మానేరు **జనత**®
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక
18.2.2026 బుధవారం Wednesday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 300 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
ప్రోత్సాహకులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## వరల్డ్ కప్ నుంచి ఆస్ట్రేలియా అవుట్!

సూపర్-8కి అర్హత సాధించిన జింబాబ్వే



7

# టెక్నాలజీతో కొత్త ట్రెండ్

## ఏఐతో ఉద్యోగాలు పోవు... ఆవిష్కరణలతో కొత్త జాబ్స్!



ఏఐతో ఉద్యోగాలు పోతాయన్న భయానికి తయారీనే సరైన విరుగుడు

ఏఐ శక్తి కేంద్రంగా ఎదిగేందుకు భారతదేశానికి మంచి అవకాశం

ఏఐ సమ్మిట్ ఆలోచనలు, ఆవిష్కరణల కలయిక

భాధ్యతాయుతంగా కృత్రిమ మేథను ఉపయోగిస్తాం..

ఉత్తమ పరిష్కారాలను అందిస్తాం

ఇకపై మన కోడ్ మనమే రాసుకుంటాం : ప్రధాని నరేంద్ర మోడీ

3

ఇండియా ఏఐ ఇంపాక్ట్‌ఎక్స్పో ఆలోచనలు, ఆవిష్కరణలు, ఉద్దేశాల శక్తివంతమైన కలయిక అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మంగళవారం నాడు చెప్పారు. ప్రధాన మంత్రి సోమవారం నాడు ఏఐ సమ్మిట్ను ప్రారంభించారు. ఇందులో 600కిపైగా స్టార్టప్లు, 13 దేశాలకు చెందిన పెవిలియన్లు ఉన్నాయి. ఇది ప్రపంచ శ్రేయస్సు కోసం కృత్రిమ మేధస్సు భవిష్యత్తును రూపొందించిండంలో భారతీయ ప్రతిభ అసాధారణ సామర్ధ్యాన్ని ప్రదర్శించిందని ప్రధాని చెప్పారు.

3

## మెక్రాన్‌తో మోడీ భేటీ

ఫ్రాన్స్ అధ్యక్షుడు భారత్ రాక

ముంబైలో ప్రధాని మోడీ సాదర స్వాగతం

విశ్వవ్యాప్త వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయనున్నట్టు సంయుక్త ప్రకటన

కర్నాటకలోని హెలికాప్టర్ ఫైనల్ అసెంబ్లింగ్ యూనిట్ వర్చువల్‌గా ప్రారంభం




## గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా
# హైదరాబాద్

### నాణ్యమైన విద్యాసంస్థలకు నెలవుగా నగరం

**జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు**

**రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం**

**బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సీఎం రేవంత్**

**జనతా న్యూస్, హైదరాబాద్ :** హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు. హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ముందస్తు విజన్, పాలసీతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరా ల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ. 73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను

మిగతా 2 లో



2

## 19న ఢిల్లీకి సీఎం రేవంత్ బృందం

కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు

కేబినెట్‌లో మార్పులు, చేర్పులపై ఊహాగానాలు

## రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు

**క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి**

ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం

నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్

కొత్త మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ

మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ వెల్లడి

2

## ముమ్మాటికీ కేసీఆర్ తెలంగాణ జాతిపిత

**కొందరు ఆనవాళ్లు చెరిపేస్తామంటున్నరు**

**తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు**



3

జాతిపితనని కేసీఆర్ చెప్పుకోలే..ప్రజలే ఆయన్న జాతిపితగా పిలుస్తున్నరు

మాది సామంతుల.. కీలుబొమ్మల.. తోలు బొమ్మల జాతి కాదు.. స్వతంత్రుల జాతి

తెగువ, పౌరుషమున్న భూమిపుత్రుల జాతి

తెలంగాణభవన్‌లో జరిగిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో నిప్పులు చెరిగిన కేటీఆర్

'తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన ద్రోహులకు జాతి తెలియదు.. నీతి తెలియదు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. సమైక్యాంధ్రుల సంచులు మోసినవారికి జాతిచరిత్ర ఎట్లా తెలుస్తుందని ప్రశ్నించారు. తెలంగాణలో ఉన్నవి రెండే జాతులని, ఒకటి తెలంగాణవాదుల జాతి, రెండోది తెలంగాణ ద్రోహుల జాతి అని చెప్పారు. 'మాది కేసీఆర్ లాంటి ఫైటర్ల జాతి, నీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి' అని తూర్పారబట్టారు.



లాటరీలో తొర్రూరును
## కొట్టేసిన కాంగ్రెస్

7 సీట్లు మాత్రమే గెలిచినా వరించిన విజయం

చైర్మన్‌గా శ్రవణ్ కుమార్ ఎన్నిక

తొర్రూరు చేజారడంతో ఎర్రబల్లి కన్నీరు

## మరో మూడు మున్సిపల్ చైర్మన్ల ఎంపిక వాయిదా

.. వివరాలు 3లో

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు



3

మార్చి చివరి నాటికి లబ్దిదారుల ఎంపిక

అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం

యుద్ధప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక

ఆర్,ఆర్, ఆర్, ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ

ఇండ్ల స్థలాలు కలిగిన 28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు

హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష

హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి)పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

# కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్

**ఇంటర్నెట్ వాడడానికి నిషేధం**

**కోర్టుక పాస్ పోర్టు సరెండర్**

**విదేశాలకు వెళ్లడానికి వీల్లేదు**



**హైదరాబాద్,ఫిబ్రవరి17 :** టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనలతో కూడి ఉండటం గమనార్హం. గత కొంతకాలంగా సాగుతున్న విచారణ అనంతరం, ఆయనకు ఉపశమనం కలిగిస్తూ బెయిల్ మంజూరు చేస్తూ, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కోర్టు పలు ఆంక్షలు విధించింది.ప్రధానంగా రవి ఇంటర్నెట్ వినియోగంపై కోర్టు పూర్తిస్థాయిలో ఆంక్షలు విధించింది. ఆయన ఎలాంటి ఇంటర్నెట్ సౌకర్యాన్ని సొంతంగా వాడకూడదని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సి వస్తే కేవలం పోలీసుల ముందస్తు అనుమతితో మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. దీనితో పాటు నిందితుడు దేశం విడిచి వెళ్లకుండా కట్టడి చేస్తూ, ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లకూడదని ఆదేశించింది. భద్రతా చర్యల్లో భాగంగా రవి తన పాస్‌పోర్ట్‌ను వెంటనే కోర్టులో డిపాజిట్ చేయాలని న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే వాటిని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ చిత్ర పరిశ్రమకు కోట్లాది రూపాయల నష్టాన్ని చేకూర్చారనే ఆరోపణలపై రవి అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉన్నందున, ఆయన మళ్లీ వెబ్‌సైట్ నిర్వహణ లేదా పైరసీ పనులు చేపట్టకుండా ఉండేందుకే కోర్టు ఇంటర్నెట్‌పై ఇటువంటి అరుదైన , కఠినమైన ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

# గంజాయితో మహాశివుడికి అపచారం

**దుండుగుల దుందుడుకు చర్యలపై సిపి ఆగ్రహం**

**తక్షణ చర్యలకు సజ్జన్నార్ ఆదేశం**

**హైదరాబాద్,ఫిబ్రవరి 17 :** శివరాత్రి పర్వదినం వేళ గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. దేవాలయం వద్ద శివునికి గంజాయిని ప్రసాదంగా సమర్పించబోయారు కొందరు ప్రబుద్ధులు. అంతేకాదు.. దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. సదరు వ్యక్తుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయాన్ని నేరుగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కి దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై సీరియస్‌గా స్పందించిన సీపీ సజ్జనార్.. వీడియోలోని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు.. సదరు గంజాయి బ్యాచ్‌ను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని శంషాబాద్ ధర్మగిరి దేవాలయం వద్ద మహా శివునికి గంజాయిని ప్రసాదంగా పెడుతున్నామంటూ కొందరు యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దేవుడికి అందరూ కొబ్బరికాయ కొడితే.. తాము ప్రత్యేకంగా గంజాయి పెడుతున్నామంటూ వీడియోలో వివరించారు. దీనిని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు.. నగర సీపీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో వీడియోను పరిశీలించి.. సదరు యువకులు బడంగ్‌పేట్‌కు చెందిన చరణ్‌తోపాటు అతడి స్నేహితులుగా పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ తరహా రీల్స్ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యువకులను నగర సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.

# హర్యానా నిట్‌లో తెలంగాణ విద్యార్థి మృతి

**ఉరేసుకుని మృతి చెందినట్లు అనుమానం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 :** హర్యానాలోని కురుక్షేత్రలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో తెలంగాణకు చెందిన ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మహేశ్వరం మండలం రంగారెడ్డి జిల్లాకు చెందిన అంగోత్ శివ (19) నిట్ కురుక్షేత్రలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం మధ్యాహ్నం హాస్టల్ గదికి వెళ్లిన శివ.. భోజనానికి రాకపోవడంతో తోటి విద్యార్థులు గదికి వెళ్లి చూశారు. ఈ క్రమంలో, శివ.. సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉన్నట్లు సమాచారం. కళాశాల యాజమాన్యం దీనిని ఆత్మహత్యగా అనుమానిస్తోంది. విద్యార్థి మృతదేహాన్ని నిట్ సివిల్ హాస్పిటల్‌కు తరలించారు. అయితే, శివ మృతిపై కుటుంబ సభ్యులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిట్ కురుక్షేత్ర క్యాంపస్ ముందు కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. కనీసం ఆస్పత్రి లోపలికి కూడా సిబ్బంది అనుమతించని పరిస్థితి. తమ కుమారుడి మృతిపట్ల కాలేజీ యాజమాన్యం సరిగా స్పందించకపోవడంపై శివ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# ముంబై క్లైమెట్ వీక్ సదస్సుకు సిఎం రేవంత్

**హైదరాబాద్,ఫిబ్రవరి17 :** శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి సిఎం రేవంత్ రెడ్డి ముంబై బయలుదేరి వెళ్లారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో మూడు రోజుల పాటు జరిగే ముంబై క్లైమెట్ వీక్ లో పాల్గొంటారు. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముంబై కార్యక్రమానికి హాజరవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, హైదరాబాద్ విస్తృత ప్రగతి, పరిపాలన సంబంధిత అంశాల్లో రాష్ట్ర విజయాలను ఈ వేదికపై వివరించనున్నారు. ఫిబ్రవరి 17 నుండి 19 వరకు మూడు రోజుల పాటు ముంబై క్లైమెట్ వీక్ జరుగనుంది. ఈ అంతర్జాతీయ సదస్సు బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని జియో కన్వెన్షన్ సెంటర్ లో జరుగనుంది. మహారాష్ట్ర ప్రభుత్వం, ముంబై కార్పొరేషన్ భాగస్వాములుగా సదస్సు జరుగునుండగా ప్రధాని నరేంద్ర మోడీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

# హారిక డ్రగ్స్ పరిశ్రమలో పేలిన రియాక్టర్

**సంగారెడ్డి,ఫిబ్రవరి17:** జిల్లాలోని గుమ్మడల మండలం హారిక డ్రగ్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలింది. గుమ్మిడదల కేంద్రంలోని హారిక డ్రగ్స్ పరిశ్రమలో మంగళవారం రాత్రి రియాక్టర్ పేలింది. పేలుడు తీవ్రతతో పక్కనే ఉన్న ప్రహరీ గోడ కూలింది. ఘటన సమయంలో పరిశ్రమలో కార్మికులు విధుల్లో ఉన్నట్టు సమాచారం. పేలుడు శబ్దంతో పరిసర ప్రాంతాల్లో భయాందోళన వాతావరణం కనిపిస్తోంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. గాయాల వివరాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. పేలుడు కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో-వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఎఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామని చెప్పారు.ఇక్కడ పెట్టుబడులు పెట్టండి,మీ ఉఅఅలను స్థాపించండి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండని కోరారు. మాలిక్యూల్స్ , ఔషధాలను డిజైన్ చేయండి , క్లినికల్ అనలిటిక్స్‌ను నడపండి, ఎఐ ఎ÷-లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయండి, డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండని వెల్లడించారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం రేవంత్ తెలిపారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుండి ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ సిద్ధంగా ఉంది. తెలంగాణ అంటే వ్యాపారం.. తెలంగాణ ఎదుగుతోంది.. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములుకండి.. అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

**లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం**

హైదరాబాద్‌లో లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులు, కంపెనీలు పెట్టాలని యోచించే గ్లోబల్ ఇన్వెస్టర్లకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి పునరుద్ఘాటించారు. హైదరాబాద్ మహానగరంలో ఇప్పటికే ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్)లను ఏర్పాటు చేశాయని గుర్తు చేశారు. ఇదే విషయమై మరింత లోతుగా దృష్టి సారించడానికి, గ్లోబల్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు ఇన్నోవేషన్ సెంటర్‌లను సులభతరం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఫ్యూచర్ సిటీలో జీసిసిల కోసం ఒక ప్రత్యేక జోన్‌ను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బయో ఏషియా సదస్సు-2026 జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్... లైఫ్ సైన్సెస్ రంగంలో గ్లోబల్ కంపెనీల ప్రతినిధులు, ఎగ్జిక్యూటివ్‌లతో భేటీ అయ్యారు.ఫ్రాన్స్ లో తన ప్రపంచ ప్రధాన కార్యాలయంతో సనోఫీ నుండి విడిపోయిన గ్లోబల్ కన్స్యూమర్ హెల్త్‌కేర్ కంపెనీ అయిన ఒపెల్లా హెల్త్‌కేర్, దాని జిసిసి కార్యకలాపాలను 42,000 చదరపు అడుగుల సౌకర్యంతో విస్తరిస్తోంది. వచ్చే ఏడాదిలోపు 500 ఉద్యోగాలను ఈ కంపెనీలను సృష్టించనుంది. జీపీఎఫ్‌ఏ ఇండోనేషియా విభాగమైన వాక్సిండో యానిమల్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్, జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక బీఎస్ఎల్-3 వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ కేంద్రం కోళ్లు, పశువులు, స్వైన్. ఆక్వాకల్చర్ కోసం వ్యాక్సిన్‌లను ఉత్పత్తి చేయడంపై దృష్టి పెడుతుంది. ఎఐ, డేటా సైన్స్ కంపెనీగా పేరొందిన ట్రైడెన్స్ ఐఎన్‌సీ, ఏఐ-ఆధారిత హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ పై కీలక సేవలు అందించిన సంస్థ, తన హైదరాబాద్ కార్యకలాపాలను నిర్వహించాలని ప్రకటించింది. ఈ కేంద్రం సుమారు 18,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండగా, దీనిలో ప్రపంచ స్థాయి కార్యకలాపాలను నిర్వహించ తలపెడుతున్నది. దీంతో ఏఐ ఆధారిత హెల్త్ కేర్ రంగంలో మరింత అత్యాధునికత రానుంది. భారతదేశ లైఫ్ సైన్సెస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆర్‌ఎక్స్ ప్రొపె÷-లలెంట్ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో భారీ స్థాయిలో ఫార్మాట్ లైఫ్ సైన్సెస్ క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 12 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న 1 మిలియన్ చదరపు అడుగుల అడ్వాన్స్డ్ ల్యాబ్, మౌలిక సదుపాయాలను కలిగి ఉంటుంది. ఇది రాబోయే ఆరు సంవత్సరాలలో మరింత విస్తృతం కానున్నదని మీటింగులో చర్చకు వచ్చింది.

# 19న ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్ బృందం

**కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు**

**కేబినేట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి17 :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.


# రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు

**మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ వెల్లడి**

**హైదరాబాద్,ఫిబ్రవరి17 :** రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కమిషనర్లు, సిబ్బందిపై సీఎం సీరియస్ అయ్యారు. త్వరలోనే ప్రతి జోన్‌లో వ్యక్తిగతంగా పర్యటించి పరిస్థితులను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, అలాంటి వారిని సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌తో పాటు మూడు కార్పొరేషన్లలో శానిటేషన్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలన్నారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట పీపీపీ విధానంలో స్కై వాక్ బ్రిడ్జిల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అడ్వర్టైజింగ్ బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని సీఎం తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వర్టైజింగ్ బోర్డులు కేటాయించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని అధికారులకు సూచించారు. అనధికార అడ్వర్టైజింగ్ బోర్డులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి దీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణ విషయంలో యూనికోడ్ ఉండాలన్నారు. జంక్షన్‌ల వద్ద స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జీహెచ్ఎంసీ విభజన విషయంలో తలెత్తిన పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

**మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్ డిప్యూటీ సీఎం భట్టి**



**హైదరాబాద్,ఫిబ్రవరి17 :** తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ 2025 -26 కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకారులకు ఇష్టమైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్ ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువకులు, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు.క్రీడాకారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంటర్ ద్వారా 24 గంటల సమాచారాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. 44 క్రీడాంశాలు 12 జిల్లాల వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీలు విజయవంతం కావాలని ఈ క్రీడలనుంచి మంచి ఛాంపియన్లు వృద్ధిలోకి రావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు పలువురు పాల్గొన్నారు.

# ముమ్మాటికీ కేసీఆర్ తెలంగాణ జాతిపిత

**కొందరు ఆనవాళ్లు చెరిపేస్తామంటున్నరు**

**తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు**

**జాతిపితనని కేసీఆర్ చెప్పుకోలే..ప్రజలే ఆయన్ను జాతిపితగా పిలుస్తున్నరు**

**మాది సామంతుల.. కీలుబొమ్మల.. తోలు బొమ్మల జాతి కాదు.. స్వతంత్రుల జాతి**

**తెగువ, పౌరుషమున్న భూమిపుత్రుల జాతి**

**తెలంగాణలో ఉన్నవి రెండే రెండు జాతులు తెలంగాణవాదుల జాతి, తెలంగాణ ద్రోహుల జాతి.. మాది కేసీఆర్‌లాంటి ఫైటర్ల జాతి, నీది ట్రైయిటర్ల జాతి**

**తెలంగాణభవన్‌లో జరిగిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో నిప్పులు చెరిగిన కేటీఆర్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 :** 'తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన ద్రోహులకు జాతి తెలియదు.. నీతి తెలియదు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. సమైక్యాంధ్రుల సంచులు మోసినవారికి జాతిచరిత్ర ఎట్లా తెలుస్తుందని ప్రశ్నించారు. తెలంగాణలో ఉన్నవి రెండే జాతులని, ఒకటి తెలంగాణవాదుల జాతి, రెండోది తెలంగాణ ద్రోహుల జాతి అని చెప్పారు. 'మాది కేసీఆర్ లాంటి ఫైటర్ల జాతి, నీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి' అని తూర్పారబట్టారు. 'కొంతమంది కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామని మాట్లాడుతున్నరు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా నేను చెప్తున్న.. తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు కదా! తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా! దాన్ని ఎట్లా చెరిపేస్తవు? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఒకటి మాత్రం వాస్తవం.. కేసీఆర్ ఒక శిఖరం, నువ్వు ఒక శకలం.. నీ స్థాయి గదే.. నీ బతుకు గదే' అని ధ్వజమెత్తారు.

తెలంగాణ సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్‌యాదవ్, పార్టీ యువ నేత తలసాని సాయికిరణ్‌యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణభవన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పార్టీ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అతిథులుగా హాజరై కేసీఆర్ 72వ బర్త్ డేను పురస్కరించుకొని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమా లు, ఉద్యమ పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు.

### నాడు మనీ పవర్ లేదు.. మజిల్ పవర్ లేదు

'నాడు కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమాన్ని మొదలుపెట్టినప్పుడు రాష్ట్రంలో టీడీపీ, మరో వైపు నూరేండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్, మరో జాతీయ పార్టీ బీజేపీ.. మూడు బలమైన రాజకీయ శక్తులను ఢీకొన్నారు. అలా ఢీకొనాలంటే సాహసం కావాలి. కానీ అది సాహసం కాదు.. దుస్సాహసమనే చెప్పాలి.' అని కేటీఆర్ గుర్తుచేశారు. మీడియా పవర్ లేదు.. మనీ పవర్ లేదు.. మ జిల్ పవర్ లేదు.. కుల బలం లేదు.. ధన బలం లేదు.. ఆనాడు ఉన్నదల్లా ఒకటే.. తెలంగాణ జాతికి న్యాయం చేయాలనే సంకల్పం' అని కేటీఆర్ గుర్తుచేశారు.

### ద్రోహులకు జాతి విలువ తెలియదు

జాతి మీద, జాతి గౌరవం మీద ఎవరు పడితే వాళ్లు మాట్లాడుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. 'తెలంగాణ మట్టితో మమేకమైన వాళ్లకు, ఉద్యమాల ఉగ్గుపాలు తాగిన వాళ్లకు, ఆత్మగౌరవ పోరాటంలో కలిసి అడుగు వేసిన వాళ్లకు మాత్రమే జాతి అంటే ఏంటో తెలుస్తుంది. జాతి గౌరవం అంటే ఏంటో తెలుస్తుంది. సకలజనులు స్వరాష్ట్ర సమరంలో తెగించి కొట్లాడుతున్నప్పుడు, ప్రాణాలకు తెగించి మన నాయకుడు నిరాహార దీక్ష చేస్తున్నప్పుడు.. సమైక్యాంధ్రవాదుల సంచులు మోసిన సన్నాసులకు జాతి తెలువదు.. నీతి తెలువదు.. లాఠీ దెబ్బలు తిన్నోళ్లకు, జైళ్లకు పోయినోళ్లకు, తుపాకులకు ఎదురొడ్డి నిలబడ్డోళ్లకు జాతి అంటే ఏంటి, జాతి అస్తిత్వం అంటే ఏంటో తెలుస్తది. ఉద్యమకారుల మీదికి తుపాకులు తీసుకొని ఆ రోజు దాడికి వెళ్లిన ద్రోహులకు జాతి నిర్వచనం ఎట్లా తెలుస్తది? రక్తంలో పౌరుషం ఉంటే, డీఎన్ఏలో ఉద్యమం ఉంటే, ఆత్మాభిమానం అనేది ఎకడన్నా నీ శరీరంలో ఉంటే నీకు జాతి అంటే ఏందో, జాతి చరిత్ర అంటే ఏందో తెలుస్తది. కానీ, 'జై తెలంగాణ' నినాదం ఇయ్యడానికే భయపడేటోళ్లకు, తెలంగాణ సోయి లేని ద్రోహులకు జాతి విలువ ఎన్నటికీ తెలువదు' అని నిప్పులు చెరిగారు.

రాష్ట్ర ప్రజలు కేసీఆర్‌ను తెలంగాణ జాతిపితగా సంబోధించడాన్ని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'కేసీఆర్ ఏ జాతికి నువ్వు జాతిపిత?' అని అవాకులు, చెవాకులు పేలుతున్న అల్పులకు చెప్తున్నా' అంటూ హెచ్చరికలు జారీ చేశారు. 'ఢిల్లీకి సలాం కొట్టి బతికే సామంతులం కాదు మేము. నిటారుగా నిలబడ్డ వెన్నెముక ఉన్న తెలంగాణ భూమి పుత్రులం.. సామంతుల జాతి కాదు.. స్వతంత్రుల జాతి మాది. గిరిగీసి కొట్లాడే తెగువ ఉన్న కేసీఆర్ జాతి మాది. ఢిల్లీ గిరిగీస్తే ఎగిరే కీలుబొమ్మల జాతి కాదు మాది. అధిష్ఠానం ఆడిస్తే ఆడే తోలుబొమ్మల జాతి కాదు మాది. తెగువ ఉన్న, పౌరుషం ఉన్న భూమి పుత్రుల జాతి మాది. కిరాయి వాళ్ల పంచన చేరి కిరాయి బతుకు బతికే జాతి కాదు మాది. సోయి ఉన్న, సొంత శక్తి ఉన్న జాతి మాది' అని ధ్వజమెత్తారు మీది తెలంగాణ ద్రోహుల జాతి

తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయని, ఒకటి తెలంగాణవాదుల జాతి, రెండోది తెలంగాణ ద్రోహుల జాతి అని కేటీఆర్ చెప్పారు. 'ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత?' అని అడిగిన వాళ్లకు ఇవన్నీ చెప్తున్నా.. మాది కేసీఆర్ లాంటి ఫైటర్ల జాతి, నీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి.. కేసీఆర్ నేను జాతిపితనని ఎన్నడూ చెప్పుకోలేదు. ప్రజలే పిలుచుకున్నరు. ఎవరైతే స్వాతంత్ర్యం తెచ్చిండ్రో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకుంటున్నరు. పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం. సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరో ఉంటరు. కానీ, నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో. అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం' అని స్పష్టంచేశారు. 'తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా! దాన్ని ఎట్లా చెరిపేస్తావు?' అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

రాష్ట్రంలో మళ్లీ గులాబీ జెండాను ఎగరేయడమే అందరి లక్ష్యమని కేటీఆర్ పేర్కొన్నారు. 'కేసీఆర్ లాంటి మహానాయకుడికి మనం ఇచ్చే బహుమతి ఒకటే. పుట్టినరోజు గిఫ్ట్ ఒకటే. ఐకమత్యంగా కొట్లాడుదాం. కలిసికట్టుగా కదం తొకుదాం. మళ్లీ తెలంగాణలో గులాబీ జెండా ఎగరేయడమే, కేసీఆర్ ముఖ్యమంత్రి కావడమే ఆ మహానాయకుడికి మనం ఇచ్చే చిరుకానుక' అని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్‌రెడ్డి, తెలంగాణభవన్ ఇన్‌చార్జి రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నికలో అక్రమాలు

**ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ ఫిర్యాదు**



**హైదరాబాద్,ఫిబ్రవరి17 :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దౌర్జన్యాలపై మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు, కౌన్సిలర్ల దౌర్జన్యం, ఇబ్రహీం పట్నం ఎన్నిక స్టే అంశం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..116 మున్సిపాలిటీ ,7 కార్పొరేషన్లలో ఎన్నికలు జరిగాయి. విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేసి, దాడులు చేశారని మండిపడ్డారు. ఎన్నికలు సజావుగా జరగలేదు. ఇవాళ చైర్మన్ ఎన్నికలో సైతం దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. జనగామలో మహిళా కౌన్సిలర్ చేయి పట్టి లాగారు. వాళ్లకు అనుకూలంగా ఉంటే అనౌన్స్ చేస్తున్నారు. లేదంటే దాడులు, వాయిదాలు వేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సంఘం పనితీరు నామ్ కే వాస్తేగా ఉంది. ఇబ్రహీంపట్నంలో ఎన్నిక అయ్యాక కోర్టు స్టే అని ఆపారు. దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. 30 మున్సిపాలిటీ లో హంగ్ వచ్చినా ఇష్టానుసారంగా ప్రవర్తించారు. పోలీసులను ఉపయోగించి వాళ్లకు అనుకూలంగా ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు. గవర్నమెంట్ సంస్థలాగా ఎన్నికల సంఘం మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్

**7 సీట్లు మాత్రమే గెలిచినా వరించిన విజయం**

**ఛైర్మన్‌గా శ్రవణ్ కుమార్ ఎన్నిక.. తొర్రూరు చేజారడంతో ఎర్రబల్లి కన్నీరు**

**మహబూబాబాద్,ఫిబ్రవరి17 :** ఉత్కంఠకు తెరదించుతూ తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్ పదవి కోసం జరిగిన హోరాహోరీ పోరులో చివరకు అదృష్టం కాంగ్రెస్ అభ్యర్థిని వరించింది. చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో ఇరు వర్గాల బలాబలాలు సమానంగా ఉండటంతో అధికారులు 'లక్కీ డ్రా' పద్ధతిని అనుసరించారు. ఈ డ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి, రెండో వార్డు సభ్యుడు శ్రవణ్ కుమార్ విజేతగా నిలిచారు. దీంతో ఎన్నికల అధికారి ఆయన పేరును అధికారికంగా ప్రకటించి పత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీని దక్కించుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటుండగా, బీఆర్ఎస్ క్యాంప్‌లో విషాదం నెలకొంది. తొర్రూర్‌లో మొత్తం 16 వార్డుల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 గెలుచుకోగా.. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎంపీ కడియం కావ్యల ఎక్స్‌అఫీషియో ఓట్లతో కాంగ్రెస్ సంఖ్య 9కి పెరిగింది. రెండు పార్టీల బలాలు సమానం కావడంతో అధికారులు లాటరీ ద్వారా ఛైర్మన్‌ను నిర్ణయించారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఎంపీ కడియం కావ్య ఎక్స్‌అఫీషియో ఓటు చెల్లదంటూ బీఆర్ఎస్ శ్రేణులతో ఆందోళనకు దిగిన దయాకర్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను నర్సింహులుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఎర్రబెల్లి మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు.అయితే, తన రాజకీయ కంచుకోటగా భావించే తొర్రూరు మున్సిపాలిటీ చేజారిపోవడంతో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగానికి లోనై మీడియా ముందే కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూరులో బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేకపోయిన ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తల కష్టాన్ని తలుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ప్రాణాలకు తెగించి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నేను ఇప్పుడు ఏం సమాధానం చెప్పాలని అంటూ ఆయన కంటతడి పెట్టారు. నాయకులు కేసీఆర్ అంటే ప్రజల్లో ఎంత అభిమానం ఉన్నా, అధికార పార్టీ సాగిస్తున్న అరాచకాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల వ్యవహారశైలిని ఎర్రబెల్లి తీవ్రంగా తప్పుబట్టారు. పోలీసులు కూడా అధికార పార్టీకి తొత్తులుగా మారి పనిచేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రస్తుతం జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే దీనికి ముగింపు పడుతుందని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ సందర్భంగా 'జై తెలంగాణ' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

# మరో మూడు మున్సిపల్ ఛైర్మన్ల ఎంపిక వాయిదా

**హైదరాబాద్,ఫిబ్రవరి17 :** తెలంగాణలో మున్సిపాలిటీ ఛైర్మన్ల ఎన్నిక కొనసాగుతోంది. సోమవారం 105 మున్సిపాలిటీలకు ఛైర్మన్ల ఎన్నిక పూర్తి కాగా.. మిగిలిన 11 మున్సిపాలిటీ ఛైర్మన్ల ఎన్నికలు ఇవాళ నిర్వహించారు. అయితే, వివిధ కారణాల వల్ల మూడు మున్సిపాలిటీల్లో ఎన్నిక మళ్లీ వాయిదా పడింది. ఇబ్రహీంపట్నం, క్యాతన్‌పల్లి, ఖానాపూర్ మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. అయితే, హైకోర్టు ఈ ఎన్నికపై స్టే విధించడంతో ఆయనకు అధికారులు ధ్రువీకరణ పత్రం ఇవ్వలేదు.

# క్యాతన్‌పల్లిలో స్వల్ప ఉద్రిక్తత

**బిఆర్ఎస్, కాంగ్రెస్ బాహాబాహీ**

**పోలీసుల లాఠీ-ఛార్జ్...పలువురికి గాయాలు**

**మంచిర్యాల,ఫిబ్రవరి17 :** మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో ఉద్రిక్తత నెలకొంది. క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయానికి బీఆర్ఎస్, సీపీఐ అభ్యర్థులు భారీ బందోబస్తుతో చేరుకున్నారు. ఎంపీ వంశీకృష్ణ, మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి కాంగ్రెస్ అభ్యర్థులు వచ్చారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. అది కాస్త ముదరడంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీ చార్జి చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో పలువురు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయానికి బిఆర్ఎస్, సిపిఐ అభ్యర్థులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఎంపి వంశీకృష్ణ, మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి కాంగ్రెస్ అభ్యర్థులు వచ్చారు. ఈ క్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. ఘర్షణ రాజుకొని ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీ చార్జి చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో పలువురు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లను చైర్మన్ ఎన్నికలో పాల్గొననివ్వకుండా పోలీసులు అక్రమ కేసులు పెట్టి అడ్డుకున్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో పాల్గొనేందుకు వెళుతున్న క్యాతనపల్లి మున్సిపాలిటీ 21వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ స్వర్ణలతను మంగళవారం పోలీసులు అడ్డుకున్నారు. ఆమెపై కేసు నమోదైందని ఆమెను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మండిపడ్డారు. దీంతో బాల్క సుమన్ మీద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాళ్ల దాడికి దిగారు. కాంగ్రెస్ దాడిని బిఆర్ఎస్ నాయకులు ప్రతిఘటించారు. ఈ క్రమంలో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీ చార్జి చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో పలువురు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు పోలీసులు, అధికారులను అడ్డం పెట్టుకుని మరోసారి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠం దక్కించుకునేందుకు కుట్రలు పన్నిందని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

**మార్చి చివరి నాటికి లబ్దిదారుల ఎంపిక**


**అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం**

**యుద్ధప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక**

**ఆర్,ఆర్, ఆర్, ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ**

**ఇండ్ల స్థలాలు కలిగిన 28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు**

**హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష**



**హైదరాబాద్,ఫిబ్రవరి17 :** హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరినాటికి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు పాల్గొన్నారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడు తున్నారని ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హైదరాబాద్‌కు దూరంగా గతంలో 42వేల ఇండ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని సమావేశంలో అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చాలాచోట్ల బోగస్ లబ్దిదారులు కూడా ఉన్నారని అధికారులు మంత్రులకు వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా ,నిరుపేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా, వారి నివాస ప్రాంతాలకు దగ్గరగా స్థానిక పరిస్థితులను బట్టి ఐదు నుంచి 10 అంతస్థుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే ఆలోచన చే?స్తున్నామని ,వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముగ్గురు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, నాలుగు జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో వారి వారి ప్రాంతాలలో స్థలాలను గుర్తించి ఎన్ని ఇండ్లు నిర్మించవచ్చు, ఎంతమంది లబ్దిదారులు ఉన్నారు వంటి వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 వరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి అభివృద్ధి చేయాలన్న ఆలోచన చేస్తున్నామని జేఎన్ఎన్‌యూ ఆర్ ఎం పథకంలో నిర్మించిన ఇండ్లు శిథిలావస్థకు చేరాయని వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ఆలోచన చేస్తున్నామన్నారు. మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఇండ్ల స్థలాలు ఉన్న 28వేల మంది లబ్దిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మార్చి చివరినాటికి లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు లబ్దిదారులను గుర్తించి ఆ లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకోవడానికి అంతకుముందు ఖర్చుచేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకొని మిగిలిన నిధులను హౌసింగ్ కార్పొరేషన్ నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు. చాలా చోట్ల ఇండ్లు తీసుకొని అక్కడ నివాసం లేని వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని , అలాగే బోగస్ లబ్దిదారులను కూడా గుర్తించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనర్హుల స్థానంలో రాజకీయాలకు అతీతంగా సమీపంలో ఉన్నఅర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు. 2 బిహెచ్‌కే నివాస ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ మీటర్లను లబ్దిదారుల పేర్లకు బదిలీ చేయాలని అలాగే 2బిహెచ్‌కే కాలనీల్లో తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాలు, ఎస్టీపీలు, మరియు యూజీడీల వ్యవస్థ హైదరాబాద్ వాటర్ బోర్డు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఓర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ ఆర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ పరిధిలో మధ్యతరగతి ప్రజల కోసం గతంలో కెపిహెచ్‌బిలో నిర్మించిన మాదిరిగానే ఇండ్లను నిర్మిస్తామని ఇందుకు నాలుగు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# ప్రత్యూష కేసులో సిద్ధార్థరెడ్డికి చుక్కెదురు

## నాలుగు వారాల్లో లొంగిపోవాలని సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ :** సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్ధార్థ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. నాలుగు వారాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన రెండేళ్ల శిక్షను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. పోస్టుమార్టంను అన్ ప్రొఫెషనల్‌గా నిర్వహించారని ఉన్నతన్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా, 2002 ఫిబ్రవరి 23న నటి ప్రత్యూష, ఆమె ప్రియుడు సిద్ధార్థ రెడ్డి కలిసి పురుగుల మందు కలిపిన కూల్ డ్రింక్ తాగడం తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రత్యూష మరుసటి రోజు మరణించగా.. సిద్ధార్థ రెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు. ఇది ఆత్మహత్యాయత్నమా లేక ఆత్మహత్యకు ప్రేరేపించడమా అనే దానిపై వివాదం చెలరేగింది. ఇది హత్యే అని ప్రత్యూష తల్లి సరోజినీ దేవి ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు తర్వాత సిద్ధార్థ రెడ్డిపై సెక్షన్ 306 కింద కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో 2004లో సిద్ధార్థ రెడ్డికి సెషన్స్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. 2011లో హైకోర్టు.. ఈ శిక్షను రెండేళ్లకు తగ్గించి, రూ.50,000 జరిమానా విధించింది. ఈ తీర్పుపై సిద్ధార్థ రెడ్డి, ప్రత్యూష తల్లి ఇద్దరూ 2012లో సుప్రీం కోర్టులో అప్పీల్ చేశారు. హైకోర్టు విధించిన జైలుశిక్షను సవాలు చేస్తూ నిందితుడు సిద్ధార్థరెడ్డి, అతడికి శిక్ష పెంచాలంటూ నటి ప్రత్యూష తల్లి సరోజిని సుప్రీం కోర్టును ఆశ్రయించారు. 2025 నవంబర్‌లో వాదనలు విన్న సుప్రీంకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు తుది తీర్పు ఇచ్చింది. సిద్ధార్థ రెడ్డి పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం.. హైకోర్టు శిక్షను సమర్థించింది.

# వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసులో ఐఏఎస్ శ్రీలక్ష్మికి దక్కని ఊరట

**న్యూఢిల్లీ:** వైసిపి అధినేత వైఎస్.జగన్ అక్రమస్తుల కేసులో ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. జగన్ అక్రమాస్తుల కేసులో తన పేరును తొలగించాలని కోర్టులో దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ సుప్రీం కోర్టు ఈ పిటిషన్ రిజెక్ట్ చేసింది. ఓబులాపురం గనుల కేసులో నిబంధనలకు అనుగుణంగా వెళ్లానని ఐఎఎస్ శ్రీలక్ష్మి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. అయితే శ్రీలక్ష్మి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని, ఆమె మరిది భారీగా అక్రమాస్తులు సంపాదించారని ధర్మాసనానికి సిబిఐ వెల్లడించింది. ఆమె లంచం కూడా డిమాండ్ చేసినట్టు సాక్ష్యాలు వాంగ్మూలం ఇచ్చారని సుప్రీం ధర్మాసనానికి సిబిఐ అధికారులు తెలిపారు. విచారణ అనంతరం శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

# అసోంలో కాంగ్రెస్‌కు బిగ్ షాక్

## మాజీ అధ్యక్షుడు భూపెన్ బోరా రాజీనామా

## బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం

**గౌహతి :** అస్సాం ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. అస్సాం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు భూపెన్ బోరా రాజీనామా రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఈ పరిణామం తర్వాత అస్సాం సీఎం, బీజేపీ నేత హిమంత బిశ్వ శర్మ, బోరాను వ్యక్తిగతంగా కలువనున్నట్లు ప్రకటించారు. బోరా రాజీనామాపై హిమంత మాట్లాడుతూ.. భూపెన్ బోరా అస్సాం కాంగ్రెస్ లో అట్టడుగు స్థానం నుంచి ఎదిగిన ప్రముఖ హిందూ నేత. ఆయన ఆహ్వానం మేరకు ఈ సాయంత్రం ఆయనను కలవనున్నాను. బీజేపీలో ఆయన చేరితే అస్సాం, దేశ సేవలో మరింత బలం చేకూరుతుందని అన్నారు. అస్సాం కాంగ్రెస్ చీఫ్‌గా గౌరవ్ గొగోయ్ బాధ్యతలు తీసుకునే ముందు 2021-25 వరకు అస్సాం కాంగ్రెస్ అధ్యక్షుడిగా బోరా పనిచేశారు. ప్రస్తుతం, అస్సాం కాంగ్రెస్‌లో గొగోయ్ ఆధిపత్య ధోరణి కారణంగానే బోరా రాజీనామా చేశారనే వార్తలు వినిపిస్తున్నాయి. బోరా తన రాజీనామా లేఖను కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పంపారు.

# మొహాలిలో స్కూళ్లకు బాంబు బెదరింపులు

## ముఖ్యమంత్రి మాన్ చికిత్స పొందుతున్న ఆసపత్రికి కూడా మెయిల్

## తనిఖీలు చేపట్టిన పోలీసులు

**మొహాలీ :** పంజాబ్ మొహాలీలోని కొన్ని స్కూళ్లకు మంగళవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. వీటితోపాటు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ చికిత్స తీసుకుంటున్న ఫోర్టిస్ ఆసుపత్రికి కూడా మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ ఘటనపై మొహాలీ సీనియర్ పోలీసు అధికారి మాట్లాడుతూ..'మొహాలీలో కొన్ని స్కూళ్లతోపాటు, ఫోర్టిస్ ఆసుపత్రికి కూడా బాంబు బెదిరింపులొచ్చాయి. వెంటనే బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టాము. బాంబు బెదిరింపులు రావడంతో.. ఫోర్టిస్ ఆసుపత్రిలో అత్యవసర సేవలు మాత్రమే కొనసాగుతున్నాయి. అత్యవసరం కానీ సేవల్ని నిలిపివేశాము. స్కూళ్లలో కూడా తనిఖీలు చేపట్టాము' అని ఆయన అన్నారు.పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ ఫోర్టిస్ ఆసుపత్రిలో చికిత్స కోసం సోమవారం అడ్మిట్ అయ్యారు. సోమవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన భగవంత్‌మాన్ కొద్ది గంటల తర్వాత ఆయాసంతో బాధపడుతూ మళ్లీ అడ్మిట్ అయ్యారు అని అధికార వర్గాలు తెలిపాయి. ఫిబ్రవరి 11న మొహాలీలో 16 ప్రైవేటు స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చాయి. పోలీసులు ఆ స్కూళ్లలో తనిఖీలు చేపట్టారు. అయితే ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల కాలంలో చండీగఢ్, అమృతసర్, జలంధర్, పటియాలా, హర్యానాలో స్కూళ్లకు బాంబు బెదిరింపులొచ్చాయి.

# శ్రీలంక ప్రభుత్వం సంచలన నిర్ణయం

## ఎంపీల పెన్షన్లు రద్దుకు పార్లమెంట్ ఆమోదం

**కొలంబో :** శ్రీలంక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఎంపీల పెన్షన్లను పూర్తిగా రద్దు చేసింది. దీనికి సంబంధించిన బిల్లు పార్లమెంట్‌లో మంగళవారం ఆమోదం పొందింది. 225 మంది సభ్యులు కలిగిన సభలో 154 మంది ఈ బిల్లుకు అనుకూలంగా ఓటేశారు. కేవలం ఇద్దరు మాత్రమే వ్యతిరేకించారు. మిగిలిన సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. శ్రీలంకలో ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసిన పార్లమెంట్ సభ్యులకు ప్రస్తుతం పెన్షన్ అందుతోంది. కొత్త చట్టం ఆమోదం పొందడంతో ఇప్పటికే అందుకుంటున్న వారితో పాటు, కొత్తగా అర్హత సాధించిన వారికీ పెన్షన్లు నిలిచిపోనున్నాయి. ఇప్పటికే మాజీ అధ్యక్షులకు ఇచ్చే ప్రయోజనాలను దిసనాయకే ప్రభుత్వం నిలిపివేసింది. ఇంటి అద్దె, అలవెన్సులు, పెన్షన్లు, రవాణా సౌకర్యాలను గతేడాది సెప్టెంబర్‌లో రద్దు చేసింది. పర్యాటకంపై ఆధారపడిన దేశమైన శ్రీలంకకు కరోనా, ఉగ్రవాద దాడుల కారణంగా విదేశీయుల రాక తగ్గింది. నాటి పాలకుల ఆర్థిక నిర్వహణ లోపం కారణంగా పరిస్థితి మరింత తీవ్రమైంది. 2022లో దివాళా తీసింది. దీంతో నాటి పాలకులపై ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. దేశంలో ఆహారం, ఔషధాలు, విద్యుత్, చమురుకు తీవ్ర సంక్షోభం ఏర్పడింది. ప్రజల నుంచి ఆందోళనలు చెలరేగడంతో నాటి అధ్యక్షుడు గొటబాయ రాజపక్స తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో మార్క్సిస్టు నేత దిసనాయకే విజయం సాధించి అధ్యక్ష పగ్గాలు చేపట్టారు. ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టడంలో భాగంగా ఎన్నికల వాగ్దానంలో ఒకటైన పెన్షన్ల రద్దుకు బిల్లు తీసుకొచ్చారు. దేశం క్లిష్టపరిస్థితులు ఎదుర్కొంటున్న వేళ చట్టసభ సభ్యులకు పెన్షన్లు పొందే నైతికత లేదంటూ ఈ బిల్లుపై చర్చ సందర్భంగా న్యాయ శాఖ మంత్రి హర్షణ నానాయక్కర పేర్కొన్నారు.

# టెక్నాలజీతో కొత్త ట్రెండ్

## ఏఐతో ఉద్యోగాలు పోవు...

## ఆవిష్కరణలతో కొత్త జాబ్స్!

## ఏఐతో ఉద్యోగాలు పోతాయన్న భయానికి తయారీనే సరైన విరుగుడు

## ఏఐ శక్తి కేంద్రంగా ఎదిగేందుకు భారతదేశానికి మంచి అవకాశం

## ఏఐ సమ్మిట్ ఆలోచనలు, ఆవిష్కరణల కలయిక

## భాధ్యతాయుతంగా కృత్రిమ మేధను ఉపయోగిస్తాం..

## ఉత్తమ పరిష్కారాలను అందిస్తాం

## ఏఐ పూర్తిగా మానవ కేంద్రీకృతమై ఉండాలి

## ఇకపై మన కోడ్ మనమే రాసుకుంటాం

## ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ :** ఇండియా ఏఐ ఇంపాక్ట్‌ఎక్స్పో ఆలోచనలు, ఆవిష్కరణలు, ఉద్దేశాల శక్తివంతమైన కలయిక అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మంగళవారం నాడు చెప్పారు. ప్రధాన మంత్రి సోమవారం నాడు ఏఐ సమ్మిట్ను ప్రారంభించారు. ఇందులో 600కిపైగా స్టార్టప్లు, 13 దేశాలకు చెందిన పెవిలియన్లు ఉన్నాయి. ఇది ప్రపంచ శ్రేయస్సు కోసం కృత్రిమ మేధస్సు భవిష్యత్తును రూపొందించిండంలో భారతీయ ప్రతిభ అసాధారణ సామర్థ్యాన్ని ప్రదర్శించిందని ప్రధాని చెప్పారు. అన్నింటికంటే ముఖ్యంగా మానవ పురోగతి కోసం ఏఐని బాధ్యతాయుతంగా సమగ్రంగా ఉపయో గించుకోవడంలో భారత్ నిబద్ధతను ఎక్స్పో పునరుద్ఘాటించిందని ప్రధాని చెప్పారు. ఈ ఎక్స్పో గ్లోబల్ టెక్నాలజీ సంస్థలను, విద్యా సంస్థలు, పరిశోధనా సంస్థలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను, అంతర్జాతీయ భాగస్వాములను ఒకే చోటకు చేర్చిందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఏఎన్ ఐకి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. సాంకేతికత మానవాళికి సేవ చేయడానికే కాని వాళ్ల స్థానాన్ని భర్తీ చేయలేదని ప్రధాని అభిప్రా యపడ్డారు. ఈ విషయంలో తమ దార్శనికత సుస్పష్టమని, ఏఐ ప్రపంచ అభివృద్ధిని వేగవంతం చేయాలి. అదే సమయంలో అది పూర్తిగా 'మానవ కేంద్రీకృతమై' ఉండాలని ప్రధాని స్పష్టం చేశారు. భారత్ కేవలం ప్రతిభావంతులను మాత్రమే ప్రోత్సహించడం లేదని, ఏఐ విప్లవంలో భాగస్వాములుగా ఉంటూ, దాని రూపురేఖల్ని రూపొందించేం దుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, విధానపరమైన వ్యవస్థ, నైపుణ్యాలను నిర్మిస్తున్నామని చెప్పారు. మన ఐటీ రంగం కేవలం సేవలు అందించ డానికే పరిమితం కాకుండా భారత్ తోపాటు ప్రపంచానికి ఉపయోగపడే ఏఐ ఉత్పత్తులనూ, వేదికలనూ, పరిష్కారాలను రూపొందించడంలో అగ్రగామిగా ఉండాలని కోరుకుంటున్నా మని చెప్పారు. సామర్థ్యాన్ని మరింత పెంచే శక్తిగా ఏఐని తాను చూస్తున్నానని, అసాధ్యా లను సుసాధ్యం చేయడంతోపాటు మానవ పరిమితులను దాటేందుకు ఉపకరిస్తుంది చెప్పారు. ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న మూడు ఏఐ సూపర్ పవర్లలో భారత దేశం ఒకటిగా ఉండాలన్నదే తన కలని, కేవలం ఏఐసాంకేతి కతను వినియోగించుకోవడంలోనే కాకుండా దానిని సృష్టించడంలో కూడా భారత్ అగ్రస్థానంలో ఉండాలన్నది తన ధ్యేమయని ప్రధాని చెప్పారు. మన దేశ ఏఐ నమూనాలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి బిలియన్ల కొద్దీ ప్రజలకు వారి వారి మాతృభాషల్లో సేవలందిస్తాయని, మన ఏఐ అంకుర సంస్థలు వందల బిలియన్ డాలర్ల విలువకు చేరుకోవడమే కాకుండా లక్షలాది మందికి నాణ్యమైన ఉద్యోగాలను సృష్టిస్తాయని చెప్పారు. ఏఐ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' అంటే ఈ డిజిటల్ శతాబ్దానికి అవసరమైన కోడ్ను భారతదేశమే స్వయంగా తయారు చేసుకోవడమన్నారు. ఇండియా ఏఐ మిషన్ ద్వారా మన కోడ్, మన విలువలను ప్రతిబింబించేలా మన ప్రజలకు సేవ చేసేలా చేయనున్నా మని చెప్పారు. ఇది ఒక బాధ్యతాయుతమైన ప్రపంచపు ఏఐ అధినేత గా భారతదేశాన్ని నిలబెడుతుందని, భారత్ దార్శనిక "త స్పష్టం గా ఉందని, ఏఐ ప్రపంచ అభివృద్ధిని వేగవంతం చేయాలి. అదే సమయంలో అది పూర్తిగా మానవ కేంద్రీకృతమై ఉండాలని ప్రధాని ఆకాంక్షించారు.

ఏఐ రాకతో భారీగా ఉద్యోగాలు తొలగి స్తున్నందున ఐటీ నిపుణుల్లో ఆందోళనలు పెరుగుతు న్నాయి. దీనిపై స్పందించిన ప్రధాన మంత్రి భయానికి తయారీ ఉత్తమ విరుగుడు అని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉన్న కొన్ని ఉద్యోగాలను పునర్నిర్వచిం చవచ్చు ని చెప్పారు. డిజిటల్ పరివర్తన భారత ఆర్థిక వ్యవ ను పెంచడా నికి కొత్త సాంకేతిక అవకాశాల పెరుగుదలకు దారితీస్తుందని చెప్పారు. ఏఐ ఆధారిత భవిష్య త్తుకు వారు సిద్ధంగా ఉన్నారని నిర్ధారించు కోవడానికి కేంద్ర ప్రభుత్వం వారి నైపుణ్యం, పునఃనైపుణ్యంపై దృష్టి సారించిందని ప్రధాని చెప్పారు. ఏఐ వల్ల అంతరాలు పెరుగుతాయని ప్రపంచం ఆందోళన చెందుతున్న తరుణంలో భారతదేశం ఆ అంతరా లను తొలగించడానికి ఏఐని ఒక సాధనంగా ఉపయోగి స్తోందన్నారు. భారతదేశం కేవలం ఏఐ వినియోగదారుగా మాత్రమే కాకుండా ఒక సృష్టికర్తగా ఎదిగి 'ఏఐ శక్తి కేంద్రం' కావడానికి అవసరమైన ప్రతిభ, పారిశ్రామిక శక్తి మన దగ్గర ఉన్నాయని ప్రధాని వివరించారు. ఏఐని ఆవిష్కరణలు, ఎమ్మిళిత వృద్ధికి ఒక బలమైన సాధనంగా మార్చడంలో మన యువత చేసే ప్రతి ప్రయత్నాన్ని బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఏఐ మానవ సామర్థ్యాలను మెరుగుపరచవచ్చని, కానీ నిర్ణయాధికారానికి సంబంధించిన తుది బాధ్యత మాత్రం ఎల్లప్పుడూ మానవుల దగ్గరే ఉండాలన్నారు. ఏఐ రంగంలో ఉమ్మడి సూత్రాలు, ప్రమాణాల రూపకల్పన కోసం ప్రపంచ దేశాలన్నీ కృషి చేయాలి. సాంకేతికత వల్ల పని అంతరించిపోదు. కేవలం పని స్వభావం మారుతుంది. సరికొత్త రూపాల్లో ఉద్యోగాలు పుట్టుకొస్తాయి. ఆవిష్కరణలు జరిగినప్పు డల్లా కొత్తఅవకాశాలు ఉద్భవిస్తాయని చరిత్ర మనకు నేర్పుతోంది. ఏఐ యుగంలో కూడా ఇదే నిజం కాబోతోందని ప్రధాని మోడీ చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్లో ఏఐ పట్ల తన దార్శనికత 'సార్వభౌమా ధికారం, సమ్మిళితత్వం, ఆవిష్కరణ' అనే మూడు ప్రధాన స్తంభాలపై ఆధారపడి ఉందని చెప్పారు. ఏఐ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' అంటే.. ఈ డిజిటల్ శతాబ్దానికి అవసరమైన కోడ్ను భారతదేశమే స్వయంగా తయారు చేసుకోవడమని ప్రధాని వివరించారు.

# మెక్రాన్‌తో మోడీ భేటీ

## ఫ్రాన్స్ అధ్యక్షుడు భారత్ రాక

## ముంబైలో ప్రధాని మోడీ సాదర స్వాగతం

## విశ్వవ్యాప్త వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సంయుక్త ప్రకటనలో ఇరువురు నేతల వెల్లడి

## కర్నాటకలోని హెలికాప్టర్ ఫైనల్ అసెంబ్లింగ్ యూనిట్ వర్చువల్గా ప్రారంభం

భారత్ పర్యటనలో ఉన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో మంగళవారం నాడు ముంబైలో సమావేశమయ్యారు. మెక్రాన్ను మోడీ సాదరంగా స్వాగతం పలికారు. అంతకు ముందు ఇరువురు నేతలు తాజ్ హోటల్ వద్ద 26 బై 11 ముంబై పేలుళ్ల మృతులకు మెక్రాన్, ఆయన సతీమణి బ్రిగిట్టి నివాళులు అర్పించారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా మెక్రాన్ ముంబయికి వచ్చారు. ఇరువురు నాయకులు ఒకే కారులో ప్రయాణించడం విశేషం. ఈ పర్యటనలో 114 రఫెల్ యుద్ధ విమానాల సరఫరాకు సంబంధించిన ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉంది. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఫ్రాన్స్తో స్పెషల్ గ్లోబల్ స్ట్రాటజిక్ పార్టనర్షిప్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. ముంబైలోని లోకభవన్లో మెక్రాన్తో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. ఈ భాగస్వామ్యం వ్యూహాత్మకమే కాకుండా నేటి అస్థిర ప్రపంచ పరిస్థితుల మధ్య ప్రపంచ స్థిరత్వం, శ్రేయస్సు కోసం కూడా అని ప్రధాని చెప్పారు. భారత్, ఫ్రాన్స్ మధ్య సంబంధాలు చాలా ప్రత్యేకమైనవని, ఫ్రాన్స్ భారత్కు పురాతన వ్యూహాత్మక భాగస్వాముల్లో ఒకటని మోడీ పేర్కొన్నారు. కర్నాటకలోని మేమగల్లో ఎయిర్బస్ భాగస్వామ్యంతో టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ ఏర్పాటు చేసిన హెచ్-125 హెలికాప్టర్ ఫైనల్ అసెంబ్లీ లైన్ న్ను ఇరువురు నాయకులు వర్చువల్గా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, ఫ్రాన్స్ సాయుధ దళాల వ్యవహారాల శాఖ మంత్రి కేథరిన్ మెట్రిన్ పాల్గొన్నారు. ఫ్రాన్స్తో కలిసి భారత్లో తయారు చేస్తున్న ఈ హెలికాప్టర్లు ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి అవుతాయని మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. నారు. భారత్-ఫ్రాన్స్ భాగస్వామ్యం సరిహద్దులు లేనిదని, అతి లోతైన మహాసముద్రాల నుంచి ఎత్తన పర్వతాల వరకు విస్తరించిందని వ్యాఖ్యానించారు. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడి, మొబిలిటిని పెంచే డబుల్ టాక్సేషన్ ను తొలగించడానికి రెండు దేశాలు ఒప్పందం చేసుకున్నాయని చెప్పారు.

# అమెరికా భద్రతకు భంగం కలిగిస్తే ఊరుకోం

## రూల్స్ అతిక్రమిస్తూ సహించేది లేదు

## ఎలాంటి వీసాలనైనా వెంటనే రద్దు చేస్తాం

## విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో

**వాషింగ్టన్ :** అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో విదేశీయులకు మరో వార్నింగ్ ఇచ్చారు. అమెరికా జాతీయ భద్రతకు వ్యతిరేకంగా వ్యవహరించే విదేశీయుల వీసాలను రద్దు చేసి వారిని వెనక్కు పంపించేస్తామని స్పష్టం చేశారు. అమెరికా ఈసా హక్కు కాదని గుర్తుంచుకోవాలన్నారు. అమెరికాకు వచ్చిన విదేశీ టూరిస్టులు, జర్నలిస్టులు, విద్యార్థులు అందరికీ ఈ హెచ్చరిక వర్తిస్తుందని అన్నారు. అమెరికా జారీ చేసే వీసాకు పలు పరిమితులు ఉంటాయని మంత్రి మార్కో రూబియో చెప్పారు. విదేశీ పర్యాటకులు వీటికి లోబడే ఉండాలని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గతంలో పలుమార్లు చెప్పినా జనాలకు ఎందుకు బోధపడటం లేదో తనకు అర్థం కావటం లేదని కామెంట్ చేశారు. అమెరికా వీసాను తమ హక్కుగా విదేశీయులు భావించొద్దని అన్నారు. అది కేవలం ఒక అనుమతి మాత్రమేనని చెప్పారు. వీసాలు పొందిన వారికి ప్రత్యేక చట్టపరమైన హక్కులు ఏవీ ఉండవని చెప్పారు. వీసా కచ్చితంగా ఇవ్వాలన్న రాజ్యాంగ నిబంధన ఏదీ లేదని అన్నారు. 'టూరిస్టుగా, స్టూడెంట్‌గా, జర్నలిస్టుగా ఈ దేశంలోకి వచ్చిన వారు అమెరికా జాతీయ భద్రతకు విఘాతం కలిగించే పనులు చేశారంటే మీ వీసాలను తీసేసుకుంటాం' అని హెచ్చరించారు. వలసల నిరోధానికి అమెరికా ఇప్పటికే పలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. గత నెలలో ఏకంగా 75 దేశాల వారికి ఇమిగ్రెంట్ వీసాల జారీని నిలిపివేసింది. ఈ దేశాల వారు అమెరికా ప్రభుత్వ ఖజానాకు భారంగా మారుతున్నారని తెలిపింది.

# పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

## వ్యక్తి గురించి తెలుసుకోకుండా మోసపోతే ఎలా

## కేసు విచారణ సందర్భంగా సుప్రీం హితోక్తులు



**న్యూఢిల్లీ :** నేటి కాలంలో సోషల్ మీడియా, మ్యాట్రిమోనీ సైట్ల ద్వారా పరిచయాలు పెరిగి మోసపోతున్న ఘటనలు ఎక్కువవుతున్న నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వివాహానికి ముందు ఏర్పరచుకునే శారీరక సంబంధాల విషయంలో యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ఒక వ్యక్తి గురించి పూర్తిగా తెలియకుండా లైంగిక సంబంధంలోకి వెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ధర్మాసనం, పెళ్లికి ముందు ఎవరినీ సులభంగా నమ్మకూడదని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలు చేయడానికి కారణమైన కేసు వివరాల్లోకి వెళితే.. 2022లో ఒక మ్యాట్రిమోనీ సైట్ ద్వారా ఒక యువతికి ఓ యువకుడు పరిచయమయ్యాడు. తాను పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించి, పలుమార్లు శారీరక సంబంధం పెట్టుకున్నాడు. అయితే, సదరు యువకుడికి అప్పటికే రెండు పెళ్లిళ్లు అయ్యాయని బాధితురాలికి ఆలస్యంగా తెలిసింది. దీనిపై ఆమె నిలదీయగా, తమకు సంబంధించిన ప్రైవేట్ వీడియోలను బయటపెడతానని అతడు బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు అతనిపై అత్యాచారం కేసు నమోదు చేశారు.ఈ కేసులో నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ఒకరి గురించి పూర్తి సమాచారం లేకుండా అంతటి సాన్నిహిత్యం ఏర్పరచుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. పెళ్లి పేరుతో జరిగే ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది.

# వారణాసిలో శివభక్తుడిగా కనిపిస్తా: ప్రకాశ్ రాజ్



భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం పాన్ వరల్డ్ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు సినిమా విషయాలపై గోప్యత పాటించిన రాజమౌళి, ఇటీవల ఒక్కో అప్డేట్‌ను బయట పెడుతూ అభిమానుల్లో హైప్‌ను మరింత పెంచుతున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబు 'రుద్ర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండగా, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా 'మందాకిని' పాత్రలో నటిస్తోంది. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' పాత్రలో కనిపించనున్నాడు. ఈ ముగ్గురు ప్రధాన పాత్రల ఫస్ట్ లుక్స్‌ను ఇప్పటికే చిత్రబృందం విడుదల చేయగా, టైటిల్ టీజర్ ద్వారా 'వారణాసి వరల్డ్' ఎలా ఉండబోతుందో ఒక విజువల్ శాంపిల్‌ను చూపించారు. ఓ హాలీవుడ్ ఇంటర్వ్యూలో రాజమౌళి సినిమా జానర్, కథ నేపథ్యంపై స్వల్ప హింట్స్ కూడా ఇచ్చారు. ఇదిలా ఉండగా, ఈ చిత్రంలో రామాయణానికి సంబంధించిన ఓ ఎపిసోడ్ కూడా ఉండబోతుందని రాజమౌళి స్వయంగా వెల్లడించారు. కొన్ని నిమిషాల పాటు మహేష్ బాబు శ్రీరాముడి పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. ఆ ఎపిసోడ్ షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యిందని, ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయని సమాచారం. ఈ అంశం సినిమా మీద అంచనాలను మరింత పెంచింది. ఇక తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ ఈ సినిమాలో నటిస్తున్న విషయం కొంతకాలం క్రితమే వెల్లడించగా, ఇప్పుడు తన పాత్రను కూడా స్వయంగా బయటపెట్టారు. ఇటీవల ఓ న్యూస్ ఛానల్ డిబేట్‌లో పాల్గొన్న ఆయన, 'వారణాసి' చిత్రంలో తాను మహా శివభక్తుడి పాత్ర పోషిస్తున్నానని తెలిపారు. ఈ పాత్ర తన నటనా జీవితంలో మరో ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రకాశ్ రాజ్ గతంలో రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'విక్రమార్కుడు' చిత్రంలో నటించారు. అలాగే మహేష్ బాబుతో 'రాజకుమారుడు' నుంచి 'గుంటూరు కారం' వరకు అనేక హిట్ చిత్రాల్లో కలిసి నటించారు. వీరిద్దరి కాంబినేషన్‌కు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆదరణ ఉంది. గతంలో 'ఢమరుకం' చిత్రంలో శివుడి పాత్రలో కనిపించిన ప్రకాశ్ రాజ్, ఇప్పుడు శివభక్తుడిగా నటించడం విశేషం. ప్రస్తుతం 'వారణాసి' తదుపరి షెడ్యూల్‌కు చిత్రబృందం సిద్ధమవుతోంది. విజువల్ గ్రాండియర్, మైథాలజీ ఎలిమెంట్స్, యాక్షన్ అడ్వెంచర్ మేళవింపుతో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సమ్మర్ సీజన్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అభిమానులు మాత్రం ఈ సినిమాను భారతీయ సినిమా గర్వంగా నిలిచే ప్రాజెక్ట్‌గా భావిస్తూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# దురంధర్-2 మూవీకి ఆటకం

ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న 'ధురంధర్ 2' చిక్కుల్లో పడింది. ఈ సినిమా నిర్మాణ సంస్థ ముంబయిలో షూటింగ్ చేసుకోవడానికి వీల్లేదని దీనిపై బ్యాన్ విధించాలని బృహన్ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ బ్యాన్ ప్రభావం షూటింగ్‌పై పడనుంది. ముంబయిలో చిత్రీకరణకు అనుమతి ఇవ్వాలని నిర్మాణ సంస్థ అప్లై చేసుకోగా.. దానికి మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు ఇవ్వలేదు. అంతేకాకుండా దీనిపై శాశ్వతంగా బ్యాన్ విధించాలని ప్రభుత్వాన్ని కోరింది. గతంలో షూటింగ్ నిర్వహించిన సమయంలో టీమ్ నిబంధనలను ఉల్లంఘించిందని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కార్పొరేషన్ వెల్లడించింది. ముంబయిలోని పలు వీధుల్లో ఇటీవల దీని షూటింగ్ జరిగిందని ఆ సమయంలో క్రాకర్లు, మండే పదార్థాలు ఉపయోగించారని అది షరతులను ఉల్లంఘించినట్లేనని అధికారులు పేర్కొన్నారు. ఆదిత్యధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన చిత్రం 'ధురంధర్'. గతేడాది చివర్లో విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్‌గా 'ధురంధర్:ది రివెంజ్' రానుంది. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.





# సేయాన్‌తో వస్తున్న శివకార్తికేయన్

కోలీవుడ్ సెన్సేషనల్ స్టార్ శివకార్తికేయన్ తన 26వ సినిమా అప్‌డేట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. గతేడాది 'అమ-రన్' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న శివకార్తికేయన్- కమల్ హాసన్ కాంబో, ఇప్పుడు 'సేయోన్' అనే పవర్‌ఫుల్ ప్రాజెక్ట్‌తో మళ్ళీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఫిబ్రవరి 16న ఈ చిత్ర టైటిల్‌తో ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన మేకర్స్ తాజాగా ఫస్ట్ గ్లింప్స్‌ను వదిలారు. ఫస్ట్ గ్లింప్స్‌లో శివకార్తికేయన్ సాంప్రదాయ ధోతీ, విభూతి మరియు రుద్రాక్షలతో కనిపిస్తూనే, చేతిలో కాగడా పట్టుకుని ఊగిపోతున్న ట్లు కనిపిస్తున్నాడు. శివకార్తికేయన్ పాత్ర చూస్తుంటే.. ఈ సినిమా తమిళ దేవుడు మురుగన్ (సుబ్రహ్మణ్య స్వామి) అంశతో ముడిపడి ఉన్నట్లు తెలుస్తోంది. 'సేయోన్' అంటే రాజు అని అర్థం. మురుగన్‌ని తమిళంలో 'సేయోన్' అని కూడా పిలుస్తారు. లోకనాయకుడు కమల్ హాసన్ తన సొంత బ్యానర్ 'రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్' పై ఆర్. మహేంద్రన్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'అమరన్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత వీరు కలిసి చేస్తున్న రెండో సినిమా కావడంతో ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన మొదటి చిత్రం 'తాయ్ కిళవి' విడుదలకు ముందే శివకార్తికేయన్ ఆయన ప్రతిభను గుర్తించి ఈ భారీ అవకాశం ఇచ్చినట్లు సమాచారం.

# సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తున్నా

## హే బలవంత్ హీరోయిన్ శివాని నగరం

'ఇది సుహాస్‌తో నా రెండో సినిమా. కెరీర్‌లో నా మూడో సినిమా. ఇంతకు ముందు చేసిన సినిమాలో ఇంటెన్స్ క్యారెక్టర్ చేశాను. ఇందులో లైటర్ వెయిన్‌లో సాగే ఎంటర్‌టైన్‌మెంట్ పాత్ర. ఎంజాయ్‌చేస్తూ ఈ పాత్ర చేశా. వినోదంతోపాటు ఇందులో ఫాదర్ అండ్ సన్ ఎమోషన్ కూడా బావుంటుంది' అని శివాని నగరం అన్నారు. సుహాస్‌కి జోడీగా ఆమె నటించిన చిత్రం 'హే బలవంత్'. 'హే భగవాన్' అనే టైటిల్‌తో రూపొందిన ఈ సినిమాను కొన్ని కారణాల దృష్ట్యా 'హే బలవంత్'గా మార్చారు. గోపీ అచ్చర దర్శకుడు. బి.నరేంద్రరెడ్డి నిర్మాత. బన్నీవాస్, వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ నెల 20న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో శివాని నగరం విలేకరులతో ముచ్చటించింది. 'వినగానే నచ్చిన కథ ఇది. వినోదంతోపాటు కలర్‌ఫుల్ విజువల్స్, మంచి మ్యూజిక్ కూడా ఇందులో ఉంది. నా పాత్ర, సుహాస్ పాత్ర, నరేష్, వెన్నెల కిశోర్ ఇలా అన్ని పాత్రలూ మిమ్మల్ని నవ్విస్తాయి. సుహాస్ మంచి నటుడు, ఫ్రెండ్లీ కూడా. ఇందులో మా కాంబినేషన్ సీన్స్‌ని ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు' అని చెప్పారు. తెలుగు మాత్రమే కాక, ఇతర భాషల నుంచి కూడా అవకాశాలు వస్తున్నాయని, సెలక్టీవ్‌గా సినిమాలు చేస్తున్నాననీ, తమిళంలో రెండు సినిమాలు నిర్మాణ దశలో ఉన్నాయని, తెలుగులో రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయని శివాని నగరం తెలిపారు.

# స్టార్‌గా ఎదగడం మామూలు విషయం కాదు : నటి మృణాళ్ ఠాకూర్

సినిమా ఇండస్ట్రీలో బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి స్టార్‌గా ఎదగడం అంటే చిన్న విషయం కాదు. అందులోను ముఖ్యంగా హీరోయిన్ లకు.. ఎంత అందంగా ఉన్నప్పటికి స్టార్ డమ్ సంపాదించుకోవాలి అంటే తిప్పలు పడాల్సిందే. కొంత మందికి అదృష్టం బాగుండి అవకాశాలు వస్తాయి అందులో మృణాల్ ఠాకూర్ ఒకరు. తన అందం, అభినయంతో సౌత్ నార్త్ ప్రేక్షకులను మాయ చేస్తున్న ఈ ముద్దుగుమ్మ, ప్రస్తుతం ఆమె నటించిన లేటెస్ట్ మూవీ 'దో దీవానే షెహర్ మే' విడుదల సిద్ధంగా ఉంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మృణాల్ తన కెరీర్ తొలినాళ్లలో పడ్డ కష్టాలను పంచుకుంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంచి పాత్రల కోసం దర్శకుల వెంట పడటంలో ఏమాత్రం తప్పు లేదని మృణాల్ స్పష్టం చేశారు.. 'మనం ఒక పాత్ర కోసం ఎంత ఆకలితో ఉన్నామో తెలిస్తేనే దర్శకుల ఆలోచనా విధానం మారుతుంది' అని ఆమె అభిప్రాయపడ్డారు. తన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' అవకాశం కూడా అలానే వచ్చిందని ఆమె వెల్లడించారు. దర్శకుడు రవి ఉద్యావర్ తెరకెక్కించిన 'మామ్' సినిమా చూసి ఫిదా అయిపోయిన మృణాల్, నేరుగా ఆయన్ని కలిసి.. 'సర్, మనం సినిమా ఎప్పుడు చేస్తున్నాం?' అని అడిగేశారట. ఆమెలోని ఆ ధైర్యమే నేడు ఈ భారీ ప్రాజెక్టులో అవకాశం తెచ్చిపెట్టింది. గతాన్ని గుర్తుచేసుకుంటూ.. 'మొదట్లో నాకు పని ఎలా అడగాలో కూడా తెలియదు. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్య ధర్ గారినే నేను మొదటిసారి అవకాశం అడిగాను. ఒక అవుట్‌సైడర్‌గా నా ముఖం వాళ్లకు కనిపించేలా చేసుకోవడానికి 'సర్, నేను ఇక్కడే ఉన్నాను.. నన్ను ఒకసారి కాస్ట్ చేయండి' అని బతిమిలాడేదాన్ని' అంటూ మృణాల్ ఎమోషనల్ అయ్యారు. సిద్ధాంత్ చతుర్వేదితో కలిసి ఆమె నటించిన ఈ రొమాంటిక్ డ్రామా ఫిబ్రవరి 20న థియేటర్లలోకి రానుంది. అరేంజ్డ్ మ్యారేజ్ నేపథ్యంలో సాగే ఈ కథ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మృణాల్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# తీర్థయాత్రికులకు ఐఆర్సీటీసీ ప్రత్యేక పర్యాటక రైళ్లు

### మార్చి 21 నుంచి నాలుగు యాత్రలు

కరీంనగర్, జనతా న్యూస్: తీర్థయాత్రలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక పర్యాటక రైళ్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఐఆర్సీటీసీ పర్యాటక విభాగం అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ తెలిపారు. తెలుగు రాష్ట్రాల యాత్రికుల కోసం హైదరాబాద్ నుంచి మార్చి 21 నుంచి మే 21 వరకు నాలుగు ప్రత్యేక యాత్రా ప్యాకేజీలను ప్రారంభిస్తున్నట్లు ఆయన కరీంనగర్ రైల్వే స్టేషన్‌లో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు.



### ప్రత్యేక యాత్రా ప్యాకేజీలు

1. దివ్య దక్షిణ యాత్ర -- జ్యోతిర్లింగాలతో తిరువణ్ణామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరు ప్రాంతాలు దర్శనం. మార్చి 21 నుంచి 28 వరకు యాత్ర ఉంటుంది. ఒక్కొక్కరికి సాధారణ టికెట్ ధర రూ.14,700, మూడు ఎసి రూ.22,300, రెండు ఎసి రూ.28,700. సికింద్రాబాద్ నుంచి విజయవాడ, నెల్లూరు, గూడూరు మార్గంగా ప్రయాణం.

### 2. సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర

ఉజ్జయిని, ఓంకారేశ్వర్, ద్వారక, సోమనాథ్, పూణే, నాసిక్, ఔరంగాబాద్ ప్రాంతాలు దర్శనం. ఏప్రిల్ 14 నుంచి 24 వరకు యాత్ర. ఒక్కొక్కరికి సాధారణ టికెట్ రూ.17,600, మూడు ఎసి రూ.26,700, రెండు ఎసి రూ.34,600.సికింద్రాబాద్ నుంచి నిజామాబాద్, నాందేడ్ మార్గంగా ప్రయాణం.

### 3. అయోధ్య -- కాశీ -- బైద్యనాథ్ యాత్ర

పూరి, కోణార్క్, బైద్యనాథ్, వారణాసి, అయోధ్య, ప్రయాగ్‌రాజ్ ప్రాంతాలు దర్శనం. ఏప్రిల్ 28 నుంచి మే 5 వరకు యాత్ర.సాధారణ టికెట్ రూ.16,700, మూడు ఎసి రూ.26,100, రెండు ఎసి రూ.34,100. సికింద్రాబాద్ నుంచి రాజమండ్రి, విశాఖపట్నం మార్గంగా ప్రయాణం.

### 4. హరిద్వార్ -- వైష్ణోదేవి -- రిషికేశ్ యాత్ర

మధుర, బృందావనం, వైష్ణోదేవి, హరిద్వార్, రిషికేశ్ ప్రాంతాలు దర్శనం. మే 12 నుంచి 21 వరకు యాత్ర. సాధారణ టికెట్ రూ.16,500, మూడు ఎసి రూ.25,700, రెండు ఎసి రూ.33,400. సికింద్రాబాద్ నుంచి నాగ్‌పూర్ మార్గంగా ప్రయాణం.

### యాత్రికులకు సౌకర్యాలు

రైలు ప్రయాణం, బస్సు సౌకర్యం, హోటల్ వసతి, రోజుకు మూడు భోజనాలు, తాగునీటి సీసా, దర్శనాల ఏర్పాట్లు, పర్యాటక మార్గదర్శకులు, ప్రయాణ బీమా వంటి సౌకర్యాలు అందిస్తారు. ప్రతి రైల్లో 705 మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చు. ప్రతి 70 మందికి ఇద్దరు కోఆర్డినేటర్లు ఉంటారు. రైలులో భద్రత కోసం సీసీ కెమెరాలు, సెక్యూరిటీ గార్డులు ఉంటాయి.

టికెట్ బుకింగ్ కోసం 9701360701, 9281030727, 9281030759 నంబర్లకు సంప్రదించవచ్చు. మరిన్ని వివరాలకు ఐఆర్సీటీసీ పర్యాటక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.

### దేశీయ విమాన ప్యాకేజీలు

ఒడిశా, హిమాచల్--పంజాబ్, కర్ణాటక, అయోధ్య-కాశీ, అండమాన్, కాశ్మీర్ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

### అంతర్జాతీయ ప్యాకేజీలు

నేపాల్, శ్రీలంక దేశాలకు కూడా పర్యాటక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పర్యాటక విభాగం ప్రతినిధులు, ట్రావెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# చేతికి కట్టు కట్టుకొని షమీ 8 వికెట్లు!

టీమిండియా సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ పట్టు వీడటం లేదు. టీమిండియా మేనేజ్‌మెంట్ పట్టించుకోకున్నా.. గాయాలు వేధిస్తున్నా.. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్స్ నుంచి తొలగించినా ఈ బెంగాల్ పేసర్ వెనుకడుగు వేయడం లేదు. మెరుగైన ప్రదర్శన కనబరుస్తూ సెలెక్టర్లు, టీమిండియా మేనేజ్‌మెంట్‌కు ప్రశ్నలు సంధిస్తున్నాడు. తనలో ఇంకా ఆడే సత్తా ఉందని ఆటతోనే బదులిస్తున్నాడు.ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ రంజీ ట్రోఫీ 2025-26లో భాగంగా జమ్మూ కశ్మీర్‌తో జరుగుతున్న సెమీఫైనల్లో బెంగాల్ తరఫున బరిలోకి దిగిన షమీ.. 8 వికెట్లతో సత్తా చాటాడు. చేతికి గాయమైనా.. కట్టు కట్టుకొని మరి ఈ మ్యాచ్ బరిలోకి దిగాడు.కోల్‌కతాలోని కల్యాణి క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో షమీ కెరీర్ బెస్ట్ ప్రదర్శన కనబర్చాడు. 22.1 ఓవర్లు బౌలింగ్ చేసిన 35 ఏళ్ల షమీ 90 పరుగులు మాత్రమే ఇచ్చి 8 వికెట్లు తీసాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో షమీ 8 వికెట్లు తీయడం ఇదే తొలిసారి. ఇప్పటి వరకు 97 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన షమీకి 7/79 అత్యుత్తమ రికార్డ్. 2012-13 రంజీ ట్రోఫీలో ఈ ఫీట్ సాధించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 7 ప్లస్ వికెట్లు తీయడం కూడా ఇదే రెండో సారి.మహమ్మద్ షమీ అద్భుత ప్రదర్శనతో ఈ మ్యాచ్‌లో బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగుల ఆధిక్యాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బెంగాల్ 328 పరుగులకు ఆలౌటైంది. అనంతరం జమ్మూ కశ్మీర్ 302 పరుగులకు కుప్పకూలింది. షమీ ఒక్కడే 8 వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్ 2 వికెట్లు పడగొట్టాడు. అయితే బెంగాల్ రెండో ఇన్నింగ్స్‌లో అనూహ్యంగా 99 పరుగులకే ఆలౌటైంది. దాంతో జమ్మూ కశ్మీర్ ముందు 126 పరుగుల స్వల్ప లక్ష్యం నమోదైంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి జమ్మూ కశ్మీర్ 43/2తో నిలిచింది. ఆఖరి రోజు ఆటలో షమీ చెలరేగితేనే బెంగాల్ గెలవనుంది.దేశవాళీ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో బెంగాల్ తరఫున బరిలోకి దిగిన షమీ.. ఈ సీజన్‌లో 21 మ్యాచ్‌ల్లో 67 వికెట్లు తీసాడు. అయినా సెలెక్టర్లు అతన్ని పట్టించుకోలేదు. 7 రంజీ మ్యాచ్‌ల్లో 36 వికెట్లు తీసిన షమీ.. విజయ్ హజారే ట్రోఫీలో 7 మ్యాచ్‌ల్లో 15, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 7 మ్యాచ్‌ల్లో 16 వికెట్లు పడగొట్టాడు.ఫిట్‌నెస్ సమస్యలతో భారత జట్టుకు దూరమైన షమీ.. మళ్లీ రీఎంట్రీ ఇవ్వలేదు. అతను చివరి సారిగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నీలో ఆడాడు. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023 ఫైనల్ తర్వాత ఒక్క టెస్ట్ మ్యాచ్ ఆడలేదు. ఎక్కువగా క్రికెట్ ఆడకపోవడం వల్లే షమీని జట్టుకు ఎంపిక చేయడం లేదని అగార్కర్ అప్పట్లో వెల్లడించాడు. కానీ 21 మ్యాచ్‌ల్లో 67 వికెట్లు తీసాడని, ఇప్పటికైనా జట్టులోకి తీసుకోవాలని నెటిజన్లు సూచిస్తున్నారు.

# వరల్డ్ కప్ నుంచి ఆస్ట్రేలియా అవుట్!

### వర్షం కారణంగా రద్దైన జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్

### సూపర్ 8కి అర్హత సాధించిన జింబాబ్వే



టీ0 ప్రపంచ కప్ 2026లో ఆస్ట్రేలియాకు వర్షం పెద్ద దెబ్బ కొట్టింది. కంటిన్యూగా వర్షం పడుతున్నందున జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్ టాస్ లేకుండానే రద్దయింది. దీంతో జింబాబ్వేకు రెండు పాయింట్స్ లభించాయి. ఈ పాయింట్లతో ఆ జట్టు సూపర్ 8కి అర్హత సాధించింది. ఫలితంగా ఆస్ట్రేలియా ప్రపంచ కప్ 2026 నుంచి లీగ్ దశలోనే అవుట్ అయ్యింది. ా20 ప్రపంచ కప్ 2009 తర్వాత ఆస్ట్రేలియా జట్టు లీగ్ దశలోనే టోర్నమెంట్ నుంచి వెళ్లిపోవడం ఇదే మొదటిసారి. జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్‌ను కీలకమైందిగా ఆస్ట్రేలియా భావించింది. కానీ వర్షం వారి ఆశలను అంచనాలు తలకిందులు చేసింది. పల్లెకెలె అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయ్యింది. తెల్లవారుజాము నుంచి పల్లెకెలెలో కంటిన్యూగా వర్షం పడుతోంది. మ్యాచ్ సమయంలో కూడా కుండపోత వాన పడుతూ ఉంది. రెండున్నర గంటల పాటు వేచి ఉన్నా సరే పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. దీంతో మ్యాచ్ రద్దు చేయాల్సి వచ్చింది. ఐర్లాండ్‌తో మ్యాచ్ జరిగి జింబాబ్వే ఓడిపోయి ఉంటే, ఆస్ట్రేలియా సెమీఫైనల్‌కు చేరుకునే ఆశలు సజీవంగా ఉండేవి. ఈరోజు ఐర్లాండ్ విజయంపై కంగారూలు ఆశలు పెట్టుకున్నారు. అయితే, వర్షం వారి ఆశలను పూర్తిగా దెబ్బతీసింది. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు జింబాబ్వే అద్భుతంగా రాణించింది. సికందర్ రజా నేతృత్వంలోని జట్టు ఆస్ట్రేలియాను ఓడించి షాక్ ఇచ్చింది. దీంతో ప్రపంచ కప్‌లో అతిపెద్ద ఓటమిని ఆసిస్ ఎదుర్కొంది. జింబాబ్వే చేతిలో ఓడిపోయిన తర్వాత, సోమవారం కంగారూలు శ్రీలంక చేతిలో కూడా ఓడిపోయారు. ఇప్పుడు, ఆస్ట్రేలియా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. జింబాబ్వే టీ20 ప్రపంచ కప్‌లో సూపర్ 8 దశకు చేరుకోవడం ఇదే తొలిసారి. 2024లో ప్రపంచ కప్ ఫార్మాట్ మార్చిన తర్వాత, జింబాబ్వే గ్రూప్ దశను దాటడం ఇదే తొలిసారి. అయితే, టీ20 ప్రపంచ కప్‌లో జింబాబ్వే గ్రూప్ దశను దాటి ముందుకు సాగడం ఇది రెండోసారి మాత్రమే. 2022లో వారు చివరి 12 స్థానాలకు చేరుకున్నారు, కానీ ఫార్మాట్ మార్పు తర్వాత వారికి ఇదే తొలి సూపర్ 8. ఇప్పటివరకు జరిగిన మూడు మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా ఒకే ఒక్క విజయం సాధించింది. జింబాబ్వే తమ రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. ఐర్లాండ్ జింబాబ్వేపై ఏదో ఒక విధంగా గెలవాలని ఆస్ట్రేలియా ఆశించింది. ఆస్ట్రేలియా సూపర్ 8 ఆశలను సజీవంగా ఉంచుతుంది భావించింది. అయితే, మ్యాచ్ డ్రాగా ముగియడంతో, జింబాబ్వే మొత్తం పాయింట్లు ఐదుకి చేరుకున్నాయి. ఆస్ట్రేలియా నాలుగు పాయింట్లతో మిగిలిపోయింది. ఫలితంగా, ప్రపంచ కప్2026లో ఆస్ట్రేలియా గ్రూప్ దశలోనే ఇంటిబాటపట్టింది. గతంలో, 2009 ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా గ్రూప్ దశ దాటి ముందుకు సాగలేకపోయింది. జింబాబ్వే తొలిసారిగా ప్రపంచ కప్‌లో సూపర్ 8 దశకు చేరుకుంది. గతంలో, జింబాబ్వే ప్రపంచ కప్ 2022 లో సూపర్ 12 దశకు చేరుకుంది. ప్రపంచ కప్ 2026లో సూపర్ 8 దశకు అర్హత సాధించిన ఏడో జట్టు జింబాబ్వే. ఇప్పటికే టీమిండియా, ఇంగ్లాండ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, న్యూజిలాండ్ సూపర్ 8 దశకు చేరుకున్నాయి. ఇప్పుడు, పాకిస్తాన్, యూఎస్ఏ ఫైనల్ స్థానం కోసం పోటీ పడుతున్నాయి. పాకిస్తాన్ తన చివరి లీగ్ మ్యాచ్‌లో ఓడిపోతే, అది కూడా టోర్నమెంట్ నుంచి నిష్క్రమిస్తుంది.



# టీ20 ప్రపంచ కప్ చరిత్రలో ఫాస్టెస్ట్ సెంచరీలు

టీ20 ప్రపంచ కప్ 2026లో తొలి సెంచరీ శ్రీలంక ఓపెనర్ పాతుమ్ నిస్సాంక చేశాడు. ఆస్ట్రేలియాతో సోమవారం రాత్రి జరిగిన మ్యాచ్ లో నిస్సాంక కేవలం 52 బంతుల్లోనే 100 పరుగులు చేసి తన జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ బలమైన ఇన్నింగ్స్ లో 10 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్ వల్ల శ్రీలంక 18 ఓవర్లలోనే 182 పరుగుల భారీ లక్ష్యాన్ని సాధించింది.నిస్సాంక ఇన్నింగ్స్ టీ20 ప్రపంచ కప్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీలలో ఒకటిగా నిలిచింది. ఇంతకు ముందు కూడా టీ20 ప్రపంచ కప్‌లో చాలా మంది బ్యాట్స్ మెన్ తుఫాను ఇన్నింగ్స్ ఆడుతూ సెంచరీలు సాధించి తమ జట్లకు విజయాలు అందించారు. అత్యంత వేగంగా సెంచరీ సాధించిన రికార్డు వెస్టిండీస్ బ్యాట్స్ మన్ క్రిస్ గేల్ పేరిట ఉంది. అతనడు 2016 లో ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్ తో జరిగిన మ్యాచ్ లో కేవలం 47 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. గేల్ ఆ మ్యాచ్ లో 48 బంతుల్లో 100 పరుగులు చేశాడు. ఇందులో 5 ఫోర్లు, 11 సిక్సర్లు ఉన్నాయి. 2007లో జరిగిన మొదటి క్రిస్ గేల్ దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ లో 50 బంతుల్లో సెంచరీ చేశాడు. గేల్ ఆ మ్యాచ్ లో 117 పరుగులు చేసి ా20 ప్రపంచ కప్ చరిత్రలో తొలి సెంచరీ సాధించిన బ్యాట్స్ మన్ గా నిలిచాడు.న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ బ్రెండన్ మెక్కల్లమ్ 2012లో జరిగిన ా20 ప్రపంచ కప్ లో బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచులో 51 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఆ మ్యాచ్ లో 123 రన్స్ చేసి కివీస్ జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. పాకిస్తాన్ కు చెందిన బ్యాటర్ అహ్మద్ షెహజాద్ 2014 లో బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో 58 బంతుల్లో సెంచరీ చేశాడు. ఆ తర్వాత దక్షిణాఫ్రికాకు చెందిన బ్యాట్స్ మన్ రోలీ రూసో కూడా బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో 59 బంతుల్లో సెంచరీ సాధించాడు. భారత మాజీ బ్యాటర్ సురేష్ రైనా 2010 లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ లో 59 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు.

# స్మృతి మంధానకు మరో అవార్డు

టీమ్ఇండియా మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకున్నారు. 2025 ఏడాదికి గానూ ప్రతిష్టాత్మక బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును స్మృతి సొంతం చేసుకున్నారు. గతేడాది (2025) టీమ్ఇండియా ఐసీసీ వరల్డ్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)ను రెండోసారి ఒమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఛాంపియన్‌గా నిలబెట్టినందుకు ఆమెకు ఈ అవార్డు దక్కింది.2025లో జరిగిన ఐసీసీ ఒమెన్ వరల్డ్‌కప్‌లో టీమ్ఇండియాకు స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ టోర్నీలో 434 పరుగులు సాధించి భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ క్రమంలో ఆర్సీబీ జట్టుకు వరుసగా రెండోసారి డబ్ల్యూపీఎల్ ట్రోఫీని అందించారు. దీంతో తన నాయకత్వ పటిమను మ-రోసారి నిరూపించుకున్నారు.అయితే తీవ్రమైన పోటీని ఎదుర్కొని 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును స్మృతి మంధాన దక్కించుకున్నారు. టీమ్ఇండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, చెస్ సంచలనం దివ్యా దేశ్‌ముఖ్, షూటర్ సురుచి సింగ్, అథ్లెట్ జ్యోతి యర్రాజీ ఈ అవార్డు కోసం పోటీపడ్డారు. అయితే ఆఖరికి 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు స్మృతి మంధానాకే వరించింది. అయితే తనకు వచ్చిన అవార్డుపై మహిళా క్రికెటర్ స్మృతి మంధాన స్పందించింది. తనకు 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ఇచ్చినందుకు బీబీసీకి ధన్యవాదాలు తెలిపింది. 2025 మహిళా క్రికెట్‌కు చాలా ప్రత్యేకమైన సంవత్సరమని పేర్కొంది. ముఖ్యంగా వరల్డ్ కప్ గెలవడంలో తన వంతు సహకారం అందించినందుకు చాలా సంతోషంగా ఉందని స్పష్టం చేసింది.బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డుల విజేతలను ప్రకటించింది. టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్, పారాలిపింక్ స్టార్ దీపా మాలిక్, లాంగ్ జంప్ ఐకాన్ అంజు బాబీ జార్జ్‌లతో కూడిన గ్రాండ్ జ్యూరీ ఈ అవార్డు విజేతలను ఎంపిక చేసింది. చెస్ గ్రాండ్ మాస్టర్ దివ్యా దేశ్‌ముఖ్ 2025 సంవత్సరానికి గానూ బీబీసీ 'ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును దక్కించుకున్నారు. 2024 పారిస్ పారాలింపిక్స్‌లో అథ్లెటిక్స్ విభాగంలో దేశానికి రెండు కాంస్య పతకాలు అందించిన ప్రీతి పాల్ 'పారా స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్'గా ఎంపికైంది. షూటర్ అంజలి భగవత్ బీబీసీ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును సాధించింది.



# హుస్నాబాద్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక కేసీఆర్ : మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**



హుస్నాబాద్, జనత న్యూస్: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సతీష్ కుమార్ మాట్లాడుతూ... కేసీఆర్ అంటే కేవలం ఒక పేరు మాత్రమే కాదని, అది తెలంగాణ ఆత్మగౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు. సుదీర్ఘ పోరాటంతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి, నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు న్యాయం చేసిన గొప్ప మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు.ఆయన లేకపోతే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమయ్యేది కాదని, ప్రతి అడుగులోనూ ఆయన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు.రైతుబంధు, మిషన్ భగీరథ, ఆరోగ్యశ్రీ విస్తరణ, గురుకుల పాఠశాలల స్థాపన వంటి విప్లవాత్మక పథకాల ద్వారా తెలంగాణను అభివృద్ధి పథంలో నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందని సతీష్ కుమార్ గుర్తు చేశారు. సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చి సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడిగా కేసీఆర్ ఎప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువజన, మహిళా విభాగం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని మిఠాయిలు పంపిణీ చేస్తూ సంబరాలు చేసుకున్నారు.

# సేవా పథంలో బాలవికాస

**మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి**



హుస్నాబాద్, జనత న్యూస్: సమాజంలోని అనాథ చిన్నారులకు అండగా నిలుస్తూ వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న బాలవికాస సంస్థ సేవలు అభినందనీయమని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని వైశ్య భవన్‌లో బాలవికాస, జనవికాస ఆధ్వర్యంలో మహిళా మహాసభతో పాటు వికాస చిన్నారుల జన్మదిన వేడుకలు నిర్వహించారు.కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మున్సిపల్ చైర్‌పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన దండి లక్ష్మిని ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే కుటుంబం అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి మేలు చేస్తుందని అన్నారు.బాలవికాస రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి మాట్లాడుతూ... సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ల ద్వారా వేలాది మందికి స్వచ్ఛమైన తాగునీరు అందుతోందన్నారు. పేద, అనాథ చిన్నారుల విద్య కోసం తమ వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో చిన్నారులు కేక్ కట్ చేసి ఆనందంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పూదరి వరప్రసాద్, చిన్నవేణి అనూష, సావుల మంజుల, మాలపల్లి సర్పంచ్ వెన్న స్వర్ణలత, కాంగ్రెస్ నాయకులు గంపల శ్రీనివాస్, వెన్న రాజు, చిన్నవేణి విద్యాసాగర్, బాలవికాస సభ్యురాలు జ్యోతి తదితరులు, మహిళలు, అనాథ చిన్నారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదినం సందర్భంగా కరీంనగర్‌లో ప్రత్యేక పూజలు, సేవా కార్యక్రమాలు




కరీంనగర్, జనతా న్యూస్: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మార్కెట్ రోడ్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అల్పాహార వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, కార్పొరేటర్లు రవీందర్ సింగ్, గుగ్గిళ్ల జయశ్రీలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్ సేవలను స్మరించారు. పేదల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తెలంగాణను దేశంలో ముందంజలో నిలిపిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆయన నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరుకున్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర టెంపుల్ డైరెక్టర్ పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, చుక్క శ్రీనివాస్, ఆరే రవి గౌడ్, పటేల్ సుధీర్ రెడ్డి, సుంకె శాల సంపత్ రావు, పటేల్ శ్రవణ్ రెడ్డి, సోమిరెడ్డి రాజా నరేష్ రెడ్డి, ఒల్లాల శ్రీనివాస్ గౌడ్, వడ్లకొండ పర్శరామ్, దూలం సంపత్, రవి నాయక్ మున్నా, గుర్రం మహేందర్, చొక్కారపు చంద్రం, గంటల రేణుక, అజయ్, వినోద్, అన్వేష్, చేతి చంద్రశేఖర్, మెరుగు శ్రీనివాస్ గౌడ్, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ మెయిన్స్‌లో అల్ఫోర్స్ హవా

**99.94 పర్సంటైల్‌తో సత్తా చాటిన లక్ష్మీ హాసిని**

**విద్యాసంస్థల్లో మిన్నంటిన సంబరాలు**







కరీంనగర్, ఫిబ్రవరి 17 (జనత న్యూస్): దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఐఐటీ మెయిన్స్ - 2026 మొదటి విడత ఫలితాల్లో అల్ఫోర్స్ ఐ.ఐ.టి అకాడమి విద్యార్థులు కళ్లు చెదిరే ఫలితాలతో జాతీయ స్థాయిలో ప్రకంపనలు సృష్టించారు. మంగళవారం విడుదలైన ఈ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు టాపర్లుగా నిలిచి, ఉత్తర తెలంగాణ విద్యారంగంలో తమ ముద్రను మరోసారి చాటారు.

**అగ్రస్థానంలో హాసిని.. పర్సంటైల్స్ పంట!**

అకాడమీకి చెందిన సిహెచ్. లక్ష్మీ హాసిని 99.94 పర్సంటైల్‌తో అద్భుత ప్రదర్శన కనబరిచి అగ్రస్థానంలో నిలవగా, మరో 12 మంది విద్యార్థులు 99 పర్సంటైల్ కంటే ఎక్కువ సాధించి చరిత్ర సృష్టించారు.

వి. శ్రేయాస్ రెడ్డి (99.83),కె. ధనుష్ (99.82),పటేల్ అక్షయ (99.74),బి. లిఖిత్ సాయి (99.6),ఎ. సత్య వర్ధన్ (99.6),జి. ఆశిష్ రెడ్డి (99.53),ఎన్. రత్న ప్రకాష్ (99.38)వీరితో పాటు బి. శ్రీహాన్ (99.27), యు. అభినవ్ చౌదరి (99.25), ఎల్. ప్రణయ్నా రెడ్డి (99.13), వి. సుహాని (99.11) లు జాతీయ స్థాయి టాపర్ల జాబితాలో చేరారు. మొత్తంగా 113 మంది విద్యార్థులు 90 పర్సంటైల్ కు పైగా సాధించి అల్ఫోర్స్ అకాడమీ విజయ పరంపరను చాటారు.

**లక్ష్యం ఒక్కటే.. విజయం మాదే: డా. వి. నరేందర్ రెడ్డి**

ఈ ఘనవిజయంపై విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. "పటిష్ట ప్రణాళిక, అధ్యాపకుల నిరంతర పర్యవేక్షణ మరియు విద్యార్థుల పట్టుదలే ఈ విజయానికి పునాది" అని ఆయన పేర్కొన్నారు. మెయిన్స్‌లో చూపిన ఇదే జోరును రాబోయే ఐఐటీ అడ్వాన్స్‌డ్, నీట్, ఈఏపీసెట్ పరీక్షల్లోనూ కొనసాగిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ అఖండ విజయం సాధించిన విద్యార్థులకు, తోడ్పడిన అధ్యాపక బృందానికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# సేవాలాల్ జయంతిని విస్మరించడం తగదు: భూక్యా వీరన్న నాయక్



హుస్నాబాద్, జనత న్యూస్:నియోజకవర్గంలో శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించకపోవడంపై రాష్ట్ర గిరిజన అభివృద్ధి సంఘం అధ్యక్షుడు భూక్యా వీరన్న నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 15న జరగాల్సిన జయంతి, భోగ్ బండార్ కార్యక్రమాల నిర్వహణలో స్థానిక యంత్రాంగం నిర్లక్ష్యం వహించిందని ఆయన పేర్కొన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలను ప్రభుత్వం గౌరవప్రదంగా నిర్వహించాలని కోరారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి, అధికారులు స్పందించి వారం రోజుల్లోగా జయంతి వేడుకలు జరిపించాలని, లేనిపక్షంలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలోనే ఉత్సవాలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# సుందరగిరిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



చిగురుమామిడి, జనత న్యూస్: మండల పరిధిలోని సుందరగిరి గ్రామంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను గ్రామశాఖ అధ్యక్షులు కొమ్ము కొమురయ్య,మాజీ ఎంపీటీసీ కాశబోయిన నర్సయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఒకచోట చేరి కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన పోరాటాన్ని, పదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. గులాబీ కండువాలు ధరించిన కార్యకర్తలు కేసీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మేడబోయిన తిరుపతి, స్థానిక పార్టీ నాయకులు,రామోజు కృష్ణమాచారి, కక్కెర్ల అంజనేయులు,గందె సంపత్ కుమార్, గైని తిరుపతి, కందుకూరి సత్యనారాయణ,పెసరి శ్రీనివాస్,కావటి అనీల్,ఎనగందుల సంపత్,గైని చంద్రమౌళి, బండ ప్రశాంత్,వంతడ్పుల అరవింద్, వంతడ్పుల రాజేష్,ఎల్కపెల్లి నాగరాజు కార్యకర్తలు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి: కలెక్టర్ హైమావతి




సిద్దిపేట, ఫిబ్రవరి 17 (జనతా న్యూస్): జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో రాసేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జూమ్ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 42 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 20,041 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని చెప్పారు. అందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 9,946 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 10,095 మంది ఉన్నారని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఉదయం 7 గంటల నుంచే ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయాలని, గదుల్లో తగినంత వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను సూచించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఒక ఏఎన్ఎంను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఇన్విజిలేటర్ల కొరత రాకుండా అవసరమైన ఎస్‌జీటీ ఉపాధ్యాయులను కేటాయించాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు సూచించారు. పరీక్షల భద్రత కోసం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, ప్రశ్నాపత్రాల రవాణాకు పోలీస్ ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో భద్రతా దృష్ట్యా సెక్షన్ 163 అమలు చేయాలని కూడా సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ హైమావతి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తారా?

**వంతడుపుల భూ వివాదంపై తహసీల్దార్‌కు బాధితుడి విన్నపం**

**ఐదు నెలలు గడిచినా అడుగు ముందుకు పడని వైనం**

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 17 (జనత డైలీ): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామ శివారులోని భూ వివాదంపై జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో స్థానిక రెవెన్యూ యంత్రాంగం తాత్సారం చేస్తోందని బాధితుడు సామిరెడ్డి తిరుపతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఇల్లంతకుంట తహసీల్దార్ మరియు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌ను కలిసి తన వినతి పత్రాన్ని అందజేశారు.

**ప్రకరణం నేపథ్యం:**

వంతడుపుల గ్రామ శివారులోని సర్వే నంబర్ 513/ఆ లో గల ఎ.2-10 గుంటల భూమి విషయంలో గత కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ అంశాన్ని పరిశీలించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ప్రథమ మెజిస్ట్రేట్ గతేడాది 19.08.2025 మరియు 26.09.2025 తేదీలలో రెండు వేర్వేరు ఉత్తర్వుల ద్వారా తహసీల్దార్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సదరు భూమిపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆ లేఖలలో పేర్కొన్నారు.

**బాధితుడి ఆవేదన:**

జిల్లా అత్యున్నత అధికారి ఆదేశాలు ఇచ్చి దాదాపు ఐదు నెలలు గడుస్తున్నా, స్థానిక కార్యాలయంలో ఫైలు కదలకపోవడంపై తిరుపతిరెడ్డి విస్మయం వ్యక్తం చేశారు. కలెక్టర్ గారి ఆదేశాలను గౌరవించి, తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు. చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో జరుగుతున్న ఆలస్యం వల్ల తాము ఇబ్బందులకు గురవుతున్నామని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వివాదాన్ని పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు జారీ చేసిన ఉత్తర్వుల నకళ్లను ఆయన అధికారులకు అందజేశారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు సమాజం ముందుకు రావాలి

## కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్, జనతా న్యూస్: బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాల్యం ప్రతి పిల్లవాడికి అత్యంత విలువైన దశ అని, ఈ సమయంలో జరిగే బాల్య వివాహాలు వారి చదువు, ఆరోగ్యం, శారీరక-మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల భవిష్యత్తులో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపడుతోందని, ముఖ్యంగా బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్య, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణను బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరిన మంత్రి, తల్లిదండ్రులు పిల్లలను చదివించి ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలని సూచించారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ రాజ్ కమల్ రెడ్డి, కోఆర్డినేటర్ పోలవేణి భూమేష్, భూపాలపల్లి కోఆర్డినేటర్ తిరుపతి, ఒంటెల కరుణాకర్ రెడ్డి, బోయినిపల్లి ప్రవీణ్ కుమార్, కమ్యూనిటీ మొబిలైజర్లు లత, శ్యామల, లహరి, కోమలత, శ్రీలత, ప్రభాలత తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్‌పై రైతుల అభిప్రాయాలు తెలుసుకున్న కలెక్టర్



కరీంనగర్, జనతా న్యూస్: యూరియా బుకింగ్ యాప్ పనితీరు, ఎరువుల సరఫరా పరిస్థితులపై రైతుల అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలుసుకున్నారు. కొత్తపల్లి మండలంలోని డీసీఎంఎస్ చింతకుంట, మల్కాపూర్ ఎరువుల విక్రయ కేంద్రాలు, గోదాములను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, విక్రయ విధానం, యూరియా పంపిణీ రిజిస్టర్‌ను పరిశీలించారు. గోదాముల్లో ఉన్న ఎరువుల నిల్వలను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. యూరియా కొనుగోలు కోసం వచ్చిన రైతులు రిట్టనేని మల్లయ్య, గులిగెపు బక్కయ్య, సత్యనారాయణ రెడ్డి తదితరులతో మాట్లాడి యాప్ విధానం పై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు మాట్లాడుతూ యూరియా బుకింగ్ యాప్ విధానం సౌకర్యంగా ఉందని, దీనివల్ల వ్యయప్రయాసలు తగ్గాయని తెలిపారు. గతంలో గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి ఎరువులు కొనాల్సి వచ్చేదని, ఇప్పుడు యాప్ ద్వారా ముందుగానే బుక్ చేసుకుని సులభంగా పొందుతున్నామని చెప్పారు. మొబైల్ ఫోన్ లేకున్నా దుకాణానికి వచ్చి డీలర్ ద్వారా నమోదు చేసుకుని ఎరువులు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. అవసరమైతే డీలర్‌కు ఫోన్ చేసి కూడా బుకింగ్ చేసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులకు పారదర్శకంగా ఎరువులు అందుతున్నాయని తెలిపారు. భూమి విస్తీర్ణాన్ని బట్టి యాప్ యూరియా కోటాను నిర్ణయిస్తోందని, దీనివల్ల అక్రమాలకు తావులేకుండా పంపిణీ జరుగుతోందని చెప్పారు. గతంలో ఎరువుల పంపిణీ సమయంలో ఏర్పడే రద్దీ, గందరగోళం, ఒత్తిడి ఈ యాప్ ద్వారా తగ్గిపోయిందన్నారు. క్రమబద్ధంగా పంపిణీ జరుగుతుండటంతో డీలర్లపై పని ఒత్తిడి కూడా తగ్గిందని తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ గౌరీ నాగేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు రణధీర్, ఏఈఓ రాజేంద్రప్రసాద్, ఎంఏఓ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన వ్యవస్థను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి: జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట, ఫిబ్రవరి 17 (జనతా న్యూస్): గ్రామ పాలన వ్యవస్థ పనితీరును సమగ్రంగా అధ్యయనం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కే.హైమావతి గ్రూప్-వన్ మొదటి బ్యాచ్ అధికారులకు సూచించారు. మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు జిల్లాలోని గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టనున్న ప్రొబిషనరీ డిప్యూటీ కలెక్టర్లు, డీఎస్పీలు, ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, కమర్షియల్ టాక్స్ అధికారులు, గ్రేడ్-2 మున్సిపల్ కమిషనర్లు కలిపి మొత్తం 37 మంది అధికారులకు కలెక్టరేట్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు, ప్రభుత్వ సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీల పనితీరు, త్రాగునీటి సరఫరా, పచ్చదనం, పరిశుభ్రత, గ్రామీణ ఉపాధి హామీ పథకం, మహిళా సంఘాలకు ఐకెపి ద్వారా అందిస్తున్న సహకారం, వైద్య-ఆరోగ్య సేవలు, అంగన్వాడి ద్వారా పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్య, పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, రహదారులు, వ్యవసాయం, మార్కెటింగ్ తదితర అంశాలపై సమగ్రంగా వివరణ ఇచ్చారు. కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ గ్రామాలే ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమని పేర్కొన్నారు. భవిష్యత్తులో బాధ్యతలు స్వీకరించబోయే గ్రూప్-వన్ అధికారులు గ్రామీణ పరిపాలన విధానాన్ని లోతుగా అవగాహన చేసుకోవాలని, గ్రామపంచాయతీ ఆదాయం-వ్యయం, రికార్డులు ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, మిషన్ భగీరథ త్రాగునీటి వ్యవస్థ, అంగన్వాడి కేంద్రాలు, విద్యా-వైద్య సేవలు, మహిళా సంఘాలు, ఉపాధి హామీ పథకం పనులు, రహదారులు, పాడి పరిశ్రమ వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. అలాగే మల్లన్న సాగర్ వద్ద ఉన్న గ్రామీణ త్రాగునీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన భారీ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను, హైదరాబాద్‌కు త్రాగునీరు అందించేందుకు చేపట్టిన ఏర్పాట్లను కూడా పరిశీలించాలని సూచించారు. అనంతరం గ్రూప్-వన్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్, డీఆర్ఓ నాగరాజమ్మ, డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి: రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



కరీంనగర్, ఫిబ్రవరి 17 (జనతా న్యూస్): ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమావేశమై మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించి మ్యాపింగ్ పూర్తి చేయాలని, వారికి గ్రామ పాలన అధికారులు తదితర సిబ్బందిని సహాయకులుగా నియమించి పనిని వేగవంతం చేయాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకొని వారి నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారుల పనితీరును పర్యవేక్షకులు, ఏఈఆర్ఓలు సమీక్షిస్తూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా



కరీంనగర్, జనతా న్యూస్: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ చౌక్‌లో నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భారీ కేక్ కట్ చేసి ప్రజలకు మిఠాయిలు, పూల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ వీరుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన నేతగా, బంగారు తెలంగాణ రూపశిల్పిగా ఆయన సేవలను స్మరించారు. మళ్లీ కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు. నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కార్పొరేటర్ గుగ్గిళ్ల జయశ్రీ--శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ మైనారిటీ విభాగం నాయకులు, డివిజన్ ఇన్‌చార్జీలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జవాబుదారితనం పెంచే ఆర్టీఐ 8 నెలల్లో 9 వేల అప్పీళ్ల పరిష్కారం




కరీంనగర్, జనతా న్యూస్: ప్రభుత్వ అధికారుల్లో జవాబుదారితనం పెంచేందుకు సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర సమాచార కమిషనర్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారులకు కోరిన సమాచారం అందించడమే కమిషన్ అంతిమ లక్ష్యమని వారు తెలిపారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, భోరెడ్డి అయోధ్యరెడ్డి, మోసినా పర్వీన్, దేశాల భోపాల్ మీడియాతో మాట్లాడారు. 2025 మే 14న బాధ్యతలు స్వీకరించే సమయానికి రాష్ట్ర సమాచార కమిషన్‌లో 17,808 రెండవ అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గత ఎనిమిది నెలల్లో 15 జిల్లాల్లో పర్యటిస్తూ ప్రత్యక్షంగా వాదనలు విని సుమారు 9 వేల అప్పీళ్లను పరిష్కరించామని చెప్పారు. దేశంలోనే ఇంత వేగంగా అప్పీళ్ల పరిష్కారం జరిగిన సందర్భం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. 13 శాఖల్లో కేసులను పూర్తిగా క్లియర్ చేసి జీరో పెండింగ్‌కు తీసుకువచ్చామని తెలిపారు. సగటున నెలకు 643 కేసులు పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. మిగిలిన జిల్లాల్లో కూడా త్వరలో పర్యటించి పెండింగ్ కేసులన్నింటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్లు తెలిపారు. దరఖాస్తుదారులకు సమాచారం అందించడమే తమ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.

### పీఐఓలు, అప్పిలేట్ అధికారులకు అవగాహన కార్యక్రమం

సమాచార హక్కు చట్టంపై ప్రజా సమాచార అధికారులు, సహాయ ప్రజా సమాచార అధికారులు, అప్పిలేట్ అధికారులకు కలెక్టరేట్ ఆడిటోరియంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దరఖాస్తుల స్వీకరణ, సమాచారం అందజేయడం, అప్పీళ్ల పరిష్కారం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్లు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలు నిరంతర ప్రక్రియ అని, దరఖాస్తుదారు కోరిన సమాచారం ఇవ్వడం ప్రతి ప్రభుత్వ అధికారికి తప్పనిసరి బాధ్యత అని అన్నారు. దరఖాస్తుకు సమాధానం ఇవ్వకపోతే చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం సంబంధిత అధికారిపై రోజుకు రూ.250 చొప్పున జరిమానా విధించడంతో పాటు క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషన్‌కు ఫిర్యాదు వచ్చినప్పుడు అధికారులు స్వయంగా హాజరుకావాలని, తమ బదులుగా ఇతర సిబ్బందిని పంపరాదని సూచించారు. ప్రతి కార్యాలయంలో ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారం కోసం ప్రత్యేక రోజును కేటాయించాలని, కార్యాలయానికి సంబంధించిన ఫోర్ 4(1)(బి) సమాచారం కార్యాలయ నోటీసు బోర్డుపై మరియు వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్‌బాబు, అదనపు డీసీపీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘం సభ్యుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



బెజ్జంకి, ఫిబ్రవరి 17: బెజ్జంకి మండలంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పురుషుల పొదుపు సంఘానికి చెందిన సభ్యుడు కాలువ శ్రీనివాస్ మరణించడంతో, ఆయన కుటుంబానికి సంఘం తరపున ఆర్థిక సాయం అందజేశారు. నామినీకి సంఘంలో ఉన్న పొదుపులు రూ.18,900, బోనస్ రూ.7,298, వడ్డీ రూ.125, జీఎఫ్ఎస్--1 క్లెయిమ్ రూ.35,000, జీఎఫ్ఎస్--2 క్లెయిమ్ రూ.35,000, అభయనిధి విపత్ సహాయం రూ.10,000 మొత్తంగా రూ.1,06,533 నగదు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బుర్ర కిషన్, ఉపాధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు శీలం వెంకటేశం, తాడిచెట్టు భూమయ్య, బోనగిరి లింగయ్య, వడ్లూరి మల్లేశం, జంగిటి భీమయ్య, జెరుపోతుల బాబు, అకౌంటెంట్ చిలుముల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. సంఘం సభ్యులు మరణించిన శ్రీనివాస్ కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ అండగా నిలిచారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com